

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి




సంపుటి: 1 | సంచిక: 332 | పేజీలు 13 | వెల 4/- | బుధవారం 19 నవంబర్ 2025


## నేడు సత్యసాయి - కడప జిల్లాల్లో

# సీఎం చంద్రబాబు పర్యటన

- శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు
- పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ రెండో విడత ప్రారంభం
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్ల జమ
- కడపలో రైతులతో సీఎం ముఖాముఖి - ప్రజావేదికలో ముఖ్య ప్రసంగం



**అమరావతి, నవంబరు 18(ఎల్లో సింగం):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా ఇవాళ సాయంత్రం పుట్టపర్తికి చేరుకోనున్న సీఎం ఈ రాత్రికి అక్కడే బస చేయనున్నారు. రేపు ఉదయం 9.25 నిముషాలకు పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి ప్రధాని మోదీతో కలిసి శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. 10 గంటలకు సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ శ్రీసత్యసాయి మహా సమాధిని ఇరువురు నేతలు దర్శించుకోనున్నారు. అనంతరం శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే శతజయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు అవుతారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం 1.15 గంటలకు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రికి సీఎం చేరుకోనున్నారు. స్థానికంగా గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శించి అనంతరం రైతులతో సీఎం ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిస్తారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం రెండవ విడతలో రూ.7 వేల చొప్పున 46,85,838 మంది రైతుల ఖాతాలకు రూ.3,135 కోట్లను జమ చేయనుంది. ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన మొదటి విడతగా రూ.7 వేలను ప్రభుత్వం జమ చేసింది. రేపు రెండో విడతగా మరో రూ.7 వేల చొప్పున రైతులకు ప్రభుత్వం జమ చేయనుంది. రెండు విడతల్లో మొత్తంగా రూ.6,309.44 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం రైతులకు కలుగుతోంది. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక కేడర్ తో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం రేపు రాత్రికి అమరావతికి రానున్నారు.




శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలలో పాల్గొనేందుకు నేడు పుట్టపర్తి విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకి, ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి పుట్టపర్తి విమానాశ్రయం నందు కలిసి ఘనస్వాగతం పలికిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్

## రేపు బిహార్‌కు సీఎం చంద్రబాబు

- నితీష్ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి లోకేష్‌తో కలిసి హాజరు
- హాజరవుతున్న ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్, ఎన్డీయే సీఎంలు

**అమరావతి, నవంబరు 18(ఎల్లో సింగం):**
బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్‌కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. సీఎం నితీశ్‌కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలంటూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20న చంద్రబాబు, లోకేష్ బిహార్ వెళ్లనున్నారు. బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్‌కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరవుతారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించడం తెలిసిందే. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్ అసెంబ్లీకి నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14న లెక్కించారు. ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టంగట్టారు. జేడీ (యూ) అధినేత నితీశ్‌కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## పత్తి రైతుల సమస్యలపై

# కేంద్రం సానుకూల స్పందన

- రంగుమారిన పత్తిని కూడా సిసిఐ ద్వారా కొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన మంత్రి అచ్చెన్నాయుడు
- మూడు ప్రధాన అంశాలను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు వివరించిన మంత్రి అచ్చెన్న
- రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూల హామీ
- రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకూ చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు

















# సాక్షులను తారుమారు చేయడంలో వైసీపీ దిట్ట

## - ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు

**మంగళగిరి, నవంబర్ 18(ఎల్లో సింగం):** పరకామణిలో వేల కోట్లు దోచుకు న్న గజదొంగ రవికుమార్ వెంకన్న స్వామికి ఆస్తులిచ్చిన దాత ఎలా అవుతాడని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ప్రశ్నిం చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరికీ తల్లి, తండ్రి, గురువులు దైవంతో సమానం.. అయితే జగన్ విష యంలో మాత్రం వారు ఆయనకు దయ్యంతో సమానం. ఎవరైనా చదువు-సంస్కారం, మంచి విలువలతో కూడిన జీవితం కోసం తల్లి, తండ్రి, గురువులను ఆశ్రయిస్తారు. జగన్ అందుకు వ్యతిరే కంగా వ్యవహరిస్తాడు. జగన్ వారిని వాడుకోవడమే తప్ప మర్యాద లు తెలియని వ్యక్తి. జగన్‌రెడ్డి తల్లి, తండ్రి, గురువులను క్షుద్ర రాజకీయాలకు వాడుకుంటాడు. దేవాలయాలలో డిక్లరేషన్ ఇవ్వ కుండా గతంలో దేవుళ్లను కూడా అవమానపరిచాడు. కోట్లాది మందికి ఆరాధ్యదైవమైన వెంకటేశ్వర స్వామినే మోసం చేశాడు. జగన్ రాజకీయాలు అన్నీ ఇన్నీ కావు. పరకామణిలో సైతం చోరీకి పాల్పడ్డారు. ఎన్నికలకు ముందు వైఎస్ కుటుంబాన్ని వాడుకున్నా డు, ప్రస్తుతం దేవుడిని వాడుకుంటున్నాడు. ఇలా అందరినీ వాడు కోవడమే జగన్ పని. రవికుమార్ అనే వ్యక్తి పరకామణి చోరీ కేసులో ప్రధాన నిందితుడు. అతను పరకామణిలో కోట్లాది రూపా యలు దోచుకున్నాడు. ఇదంతా ఆనాటి చైర్మన్, ఈవోలకు తెలియ కుండా జరిగే అవకాశాలున్నాయా? అని ప్రశ్నించారు. ఆనాటి టీటీడీ బోర్డు చైర్మన్ కరుణాకరెడ్డి, ధర్మారెడ్డిలు రవికుమార్‌తో ఇదంతా చేయించారని స్పష్టంగా తెలుస్తోంది. 2023లో రవి చేసే దొంగతనాలను చూసి సతీష్‌కుమార్ ఫిర్యాదు చేసి సాక్షిగా మారా డు. నేడు సతీష్ అత్యంత దారుణంగా



చంపబడ్డాడు. భూమన ప్రెస్ మీట్ పెట్టి ఇది హత్య కాదు ఆత్మహత్య అని చెప్పాల్సిన అవసరమేమొచ్చింది? పరకామణిలో జరిగిన చోరీపై ఫిర్యాదు చేసిన టీటీడీ మాజీ విజిలెన్స్ ఏవీఎస్ సతీష్‌కుమార్‌ది ముమ్మాటికి వైసీపీ నేతలు చేసిన హత్యే. సాక్ష్యాలను తారుమారు చేసేందుకే అత్యంత దారుణంగా హతమార్చారు. వైసీపీ అఫీషియల్ ట్విట్టర్ అకౌంట్ లో సతీష్ కుమార్ మరణాన్ని ప్రభుత్వ ఒత్తిడితో జరిగిన ఆత్మహత్య అని ఎలా పోస్ట్ చేశారు? సీఐడీ, పోస్టుమార్టం రిపోర్టు, ఫోరెన్సిక్ రిపోర్టు రాకుండానే ఎలా నిర్ధారించగలరు? ఇందులో భూమన హస్తం ఉంది కాబట్టే మెడకు చుట్టుకుంటుందనే భయం తోనే ఆత్మహత్య అని చెప్పారు. వివేకా హత్య కేసు, పరిటాల హత్య కేసు, పరకామణి కేసు ఇలా అన్ని నేరాలకు వైసీపీతో సంబంధాలు న్నాయి. గతంలో వివేకానందరెడ్డి గుండెపోటుతో మరణించాడని సాక్షి టీవీలో వేయించారు. ఈ విషయం వారికి ఎవరు చెప్పారు? ఆ తరువాత ఈ నేరం చంద్రబాబుపై నెట్టాలని నారాసుర రక్త చరిత్ర అని రాశారు. పరకామణి హత్య కేసు సాక్షి సతీష్ కుమార్ ను చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారు. నేరాలు చేసిన తరువాత ప్రత్యర్థులపై నెట్టేయడంలో వైసీపీ దిట్ట. ప్రస్తుతం సతీష్ కుమార్ హత్యను పోలీసులపై నెట్టడానికి ప్రయత్నించారు. జగన్ హత్యలు, దోపిడీలతో రాజకీయాలు చేస్తున్నాడు. సుబ్బారెడ్డి తిరుమలకు చెందిన వేల కోట్లు పోగేశాడు. కరుణాకర్‌రెడ్డి లోక్ అదాలత్‌లో నిందితులను రాజీ చేసుకుని దొంగతనం చేసిన వారి నుంచి కోట్లు పోగేసుకొన్నాడు. శ్రీవారి ఆస్తులను కొట్టేశారు. వైసీపీ నాయకులు భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. చేసిందంతా చేసి కేసును రాజీ చేసుకుంటే సరిపోతుందా? లోక్ అదాలత్‌లో కేసును కొట్టి వేస్తే ఎవరు ఒప్పుకుంటారు? ఎవరి సొమ్మని లోక్ అదాలత్ లో రాజీపడతారు? సీఐడీతో విచారణ జరపాలని కోర్టు తెలిపింది. దర్యాప్తు జరుగుతుండగా సాక్షి సతీష్ కుమార్‌ను హత్య చేశారు. పరిటాల రవి హత్య కేసులో నిందితుల వరుస హత్యలు చేశారు. 2008లో మొద్దుశీను, అజీజ్‌రెడ్డి, పరిటాల గోవర్ధన్‌రెడ్డి, 2007 లో డాక్టర్ సాంబశివరావు, 2011లో మద్దెలచెరు సూరిని, 2009లో ఓం ప్రకాశ్‌ను హత్య చేశారు. అలాగే వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుల, సాక్ష్యులలో 2019 సెప్టెంబర్ 2న కసుమూరు శ్రీనివాసరెడ్డి 2023 మార్చి 3న ఈసీ గంగిరెడ్డి, 2022 జూన్ 09 న కువైట్ గంగాధర్‌రెడ్డి, 2019 డిసెంబర్ 6న డ్రైవర్ నారాయణ, 2025 జనవరి 10న వైఎస్ అభిషేక్ రెడ్డి, 2025 మార్చి 5న వాచ్‌మెన్ రంగన్నను హత్య చేశారు. ఆరోజు అవినాష్ రెడ్డి కోసం.. ఈరోజు సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిల కోసం చేశారు. గతంలో వైసీపీ హయాంలో ప్రతిపక్షాలను వేధింపులకు గురిచేశారు. వైసీపీ ప్రజాసేవ పార్టీ కాదు ఒక టెర్రరిస్టు పార్టీ. తల్లి, తండ్రి, చెల్లి, బాబాయి, చివరకు దేవుడిని కూడ వదలడు క్షుద్ర రాజకీయాలకు వాడుకుంటారు. చివరకు దేవుడి ప్రసాదం అయిన లడ్డూల తయారీకి వాడే నెయ్యిని కూడా కల్తీ చేశాడు. జగన్ లాంటి కల్తీ వ్యక్తి ఈ భూ ప్రపంచంలోనే ఉండడు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి. వైసీపీలోని వారంతా అనేక అవినీతికి పాల్పడినా ఇంత వరకు ఎవరినీ సస్పెండ్ చేయలేదు. మనుషులను చంపి డోర్ డెలివవీ చేసే వారిని, అత్యాచారాలు చేసే వారిని జగన్ అందల మెక్కించాడు. సతీష్‌కుమార్ హత్య విషయంలో సీఐడీ వారు ఈ దర్యాప్తును వేగవంతం చేశారు. పోలీసు వ్యవస్థ దర్యాప్తు వేగ వంతం చేసింది. సాక్ష్యాలు, ఆధారాలు ప్రజల ముందుకు రాబోతు న్నాయి. నిందితు లకు శిక్షలు తప్పవని స్పష్టం చేశారు.

# పత్తి రైతుల సమస్యలపై కేంద్రం సానుకూల స్పందన

◆రంగుమారిన పత్తిని కూడా సిసిఐ ద్వారా కొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

◆మూడు ప్రధాన అంశాలను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు వివరించిన అచ్చెన్న

◆రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూల హామీ

◆రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకూ చర్యలు - మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి,ఎల్లోసింగం

రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల %డ% మత్స్య శాఖల మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో లేఖ ద్వారా కేంద్రానికి సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించింది. దీనివల్ల పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు కూడా దశలవారీగా ప్రారంభమయ్యాయని, కొనుగోలు ప్రక్రియ మొదలైందని తెలిపారు. అయితే మోంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సి.సి.ఐ నిర్దేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండటంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, మిగిలిన మూడు అంశాలైన %ూ1, ూ2, ూ%3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు, వాతావరణం కారణంగా తేమ శాతం 12% నుండి 18% వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయడం, వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఈ అంశాల ప్రాధాన్యతను వివరించి, రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ సమావేశంపై కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, త్వరలో అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశముందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకూ నిరంతరం అనుసరిస్తాం, కేంద్రం నుండి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తాం రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకూ నిరంతరం అనుసరిస్తాం, కేంద్రం నుండి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 5.39 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరిగి, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు సి.సి.ఐ ద్వారా కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు సంబంధిత జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి కొనుగోలు కేంద్రానికి జిల్లా మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో 11 మార్కెట్ యార్డులతో పాటు 64 జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 19 జిన్నింగ్ మిల్లుల ద్వారా రూ.56.59 కోట్ల విలువైన 72,240 క్వింటాళ్ల పత్తిని 2,793 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు. అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ, అధిక తేమ శాతం, కొన్ని జిల్లాల్లో పత్తి తీతలు పూర్తిగా ప్రారంభం కాకపోవడం, అలాగే కొంతమంది రైతులు మొదటి-రెండవ తీత పత్తిని కలిపి విక్రయించాలని ఎదురు చూస్తుండటంతో, అన్ని కేంద్రాలలో కొనుగోలు పూర్తి స్థాయిలో జరుగాలంటే కొంత సమయం పడుతుందని మంత్రి వివరించారు. పత్తి కొనుగోలు కోసం కపాస్ కిసాన్ యాప్, సీఎం యాప్ లలో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేటప్పుడు గ్రామాలలో పనిచేసే వ్యవసాయ సహాయకులు (%వాూా%) చొరవ తీసుకొని స్లాట్ బుకింగ్ చేయటంలో రైతులకు సహాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## మానసేవే మాధవ సేవకు మారు పేరు దీనదయాళ్ ఉపాధ్యాయ

-జాతీయ భావంతో ముందుకు సాగిన గొప్ప రాజకీయవేత్త

-దీనదయాళ్ శ్రవణ ఫౌండేషన్ పేరుతో సమాజానికి సేవలందించడం స్ఫూర్తి దాయకం

-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్



చిత్తూరు నవంబర్18(ఎల్లోసింగం)

దీనదయాళ్ ఉపాధ్యాయ ఆదర్శనీయుడని, స్ఫూర్తి ప్రదాత అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ కొనియాడారు. మానసేవే.. మాధవ సేవకు ఆయన మారు పేరుగా నిలిచారన్నారు. దీనదయాళ్ శ్రావణ ఫౌండేషన్, నేషనల్ హెల్త్ మిషన్ ఆర్ బి ఎస్ కే, ఎన్ పి పి సి డి, ఎన్ సి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు నగరంలోని జ్యోతిరావు పూలే బీసీ భవన్లోనిర్వహించిన సేవా కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై.. ,ప్రత్యేక ప్రతిభావంతులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారన్నారని గుర్తు చేశారు. అనునిత్యం జాతీయ భావంతో ముంద

## బనగానపల్లె పాఠశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ పనుల పరిశీలన

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి



బనగానపల్లె,ఎల్లోసింగం)

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో నిర్మాణంలో ఉన్న వాకింగ్ ట్రాక్ పనులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరారెడ్డి మాట్లాడుతూ, నడక, జాగింగ్ వంటి వ్యాయామాలు శారీరక, మానసిక ఆరోగ్యాల పెంపుకు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు సరైన వాకింగ్ ట్రాక్ అవసరం ఉందన్న విషయం తమ దృష్టికి రాగానే, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్వంత నిధులతో ట్రాక్ నిర్మాణానికి ముందుకొచ్చారని ఆమె తెలిపారు. నిర్మాణ పనులు ఉన్నత ప్రమాణాలతో జరుగుతున్నాయో లేదో స్వయంగా పర్యవేక్షిస్తున్న బీసీ ఇందిరారెడ్డికి స్థానిక యువకులు కృతజ్ఞతలు తెలిపారు. వాకింగ్ ట్రాక్ పూర్తి అయితే బనగానపల్లె పట్టణ ప్రజలకు ఉదయం, సాయంత్రం నడక, జాగింగ్, ఏరోబిక్స్ వంటి కార్యకలాపాలకు మరింత సౌకర్యం లభించనుందని అధికారులు పేర్కొన్నారు.

## రైతులకు రెండు గంటల్లోనే ధాన్యం బిల్లులు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

### ఎమ్మెల్యే విజయచంద్ర




పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

లి సీతానగరం మండలం నిడగల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర రాష్ట్రంలోని రైతాంగానికి అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేశారని, ఇందులో భాగంగా రైతు సేవా కేంద్రాలకు ధాన్యాన్ని తరలించిన రైతులకు రెండు గంటల్లోనే రైతుల ఖాతాలకు నగదు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని బోనెల విజయచంద్ర అన్నారు. సీతానగరం మండలంలోని నిడగల్లు రైతు సేవ కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి రైతు వారు తయారుచేసిన ధాన్యాన్ని రేపటి నుంచే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కోరారు. ఈ ఏడాది రెండున్నర లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందని, ప్రతి రైతు దళాలను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని ఆయన కోరారు. ఖరీఫ్ సీజన్లో గత ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన వరి పంటను ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితుల్లో పడగా, నేడు కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింధన్నారు. రైతుల బ్యాంకు ఖాతాలకు బుధవారం పీ ఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధుల కింద ప్రతి రైతుకు రూ.7000 జమ చేయనున్నారు. రైతులంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, పౌరసపరాల శాఖ అధికారులు, శాఖ వ్యవసాయ శాఖ అధికారులు, మండల మరియు పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సచివాలయ ఉద్యోగికి జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల రామభద్రపురం సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ రాం సుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సచివాలయ హాజరు పట్టిక ను,ప్రజాసేవల అమలును కలెక్టర్ పరిశీలిం చారు. నిర్దేశిత సమయానికి రాని ముగ్గురు సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయా లని ఆదేశించారు. ప్రజాసేవల్లో అలసత్వం సహించబోమని అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్ రాం సుందర్ హెచ్చరించారు.

# రైతులే దేశానికి వెన్నెముక

## పార్వతీపురం మండలం తాళ్ళబురిడీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
రాష్ట్రంలోని రైతుల కష్టాలను తెలుసుకున్న కూటమి ప్రభుత్వం రైతులే దేశానికి వెన్నెముకగా భావించి రైతుల సంక్షేమం కోసం ప్రతిచోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తూ వస్తోందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు.పార్వతీపురం మండలం తాళ్లబురిడీ గ్రామంలో రైతు సేవా కేం ద్రంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈసందర్భం గా అక్కడి రైతులను ఉద్దేశించి ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భం గా అక్కడి రైతులను ఉద్దేశించిఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ పంట పొలాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని కేం ద్రాలకు తీసుకు వెళ్లే బాధ్యతను ప్రభుత్వ మే చేపడుతుందన్నారు.రైతులకు అవసర మైన గోనె సంచులను అందజేస్తూ, కేంద్రాల కు ధాన్యాన్ని తరలించేందుకు కళాసీ, రవా ణా చార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లిస్తూ రైతు భారాన్ని మోస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించిన రైతులకు గతేడాది కొన్ని గంటల్లోపే రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేశారని, ఈ ఏడాది కూడా ఒకటి,రెండు గంటల్లోగా నగదు జమ అయ్యేటట్టు పిపిసి కేంద్రాల సిబ్బంది బాధ్య త వహించాలన్నారు. రైతులకు ఎలాంటి క ష్టం కలగకుండా దళారుల నుంచి సంరక్షిం చేందుకు ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ధాన్యాన్ని తీసుకోవాలని ఎమ్మెల్యే బోనెల సూచించారు.అందువల్ల ప్రతి రైతు వారు పండించిన ధాన్యాన్ని విధిగా ప్రభుత్వం ఏర్పాటు ధాన్యాన్ని విధిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు అందజేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో గొట్టాపు వెంకటనాయుడు,బోను చంద్రమౌళి, గోరజాన చంద్రమౌళి, కోట శ్రీధర్,నాయ కులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నా రు.ఈ కార్యక్రమానికి ముందుగా తాళ్ల బురి డీ గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర నివాళులర్పించారు...

## ఎం/యస్ ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమను ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

- దేశ ఆర్థిక ప్రగతికి మూల స్తంభాలు చిన్న తరహా పరిశ్రమలు
- పరిశ్రమల స్థాపనతోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- యం.యస్.ఎం.ఈ.లకు మొదటి ప్రాధాన్యత నిచ్చినది కూటమి పర్వతమే
- ఏపీ సీఎం చంద్రబాబు లక్ష్యం కూడా ఇదే...
- ప్రాంతీయ అసమానతలను తొలగించేది కూడా చిన్న తరహా పరిశ్రమలే...
- చిత్తూరు పార్లమెంటు పరిధిలో నా కల సహకారం అవుతోంది



చిత్తూరు (ఎల్లోసింగం)
చిన్న తరహా పరిశ్రమలే.. దేశ ఆర్థిక ప్రగతికి గొప్ప మూలస్తంభాలన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఎందుకంటే అవి ఉపాధి కల్పన, ప్రాంతీయ అభివృద్ధి, సంపద పంపిణీలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. యం.యస్.ఎం.ఈ.లకు మొదటి ప్రాధాన్యత నిచ్చినది కూటమి ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. ప్రాంతీయ సమతుల్యతను పెంపొందించి.., ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు చిన్న తరహా పరిశ్రమలు దోహద పడతాయన్నారు. అందుకే వీటి స్థాపనతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని నమ్మినవారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు.ప్రాంతీయ సమతుల్యతను పెంపొందించి.., ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు చిన్న తరహా పరిశ్రమలు దోహద పడతాయన్నారు. అందుకే వీటి స్థాపనతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని నమ్మినవారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు. ఈ నేపథ్యంలోని రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు.పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా స్థాపించిన ఎం/యస్.. ఆర్.వి.ఇండస్ట్రీయస్ (M/S.R.V.Industries) పరిశ్రమను మంగళవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.
అంతకు ముందు పూతలపట్టు కు చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఎం/యస్ ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమ యజమాని ముత్తు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు.. బాణాసంచా కాల్చి, మంగళ వాయిద్యాల నడుమ గజ మాలతో ఘన స్వాగతం పలికారు.
ఎం/యస్ ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమను ప్రారంభోత్సవ కార్యక్రమ అనంతరం.. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ పాల్గొన్నారు.పరిశ్రమ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.తర్వాత ఎం/యస్ ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమ ప్రాంగణంలో కలియ తిరుగుతూ అక్కడ ఏర్పాటు చేసిన యంత్రాల పనితీరును పరిశీలించారు.
ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాతో మాట్లాడారు.
రాష్ట్రంలో నిరుద్యోగ యువత చిన్న తరహా పరిశ్రమలను స్థాపించి ఎంట్రప్రెన్యూర్ కావాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అన్నారు. ఈ నేపథ్యంలోనే తాను కూడా చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎం.యస్.ఎం.ఈలకు అధిక ప్రాధాన్యత నిచ్చి యువతను యువ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు నడుంబిగించట్లు చెప్పారు.
పూతలపట్టులో ఎం/యస్ ఆర్.వి.ఇండస్ట్రీయస్ పరిశ్రమ స్థాపన ద్వారా తన కల సహకారం అవుతోందని తెలియజేశారు. చిన్న తరహా పరిశ్రమలు తక్కువ పెట్టుబడితో, అధిక ఉపాధి అవకాశాలను అందిస్తూ, వివిధ వస్తువులు, సేవల ఉత్పత్తిలో సౌలభ్యాన్ని కల్పిస్తాయన్నారు. ఇవి చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయన్నారు.
దేశ ఆర్థిక వ్యవస్థకు, ఎగుమతులకు ఇవి వెన్నుదన్నుగా నిలుస్తాయన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన విక్కుర్తి



కోడూరుఎల్లో సింగం న్యూస్
అగ్ని ప్రమాద బాధితులను ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు. కోడూరు మండలపరిధిలోని పిట్టలంక గ్రామానికి చెందిన కైలే శరత్ బాబు కు చెందిన గృహం ఇటీవల అగ్నిప్రమాదంలో దగ్ధమయింది. అగ్ని ప్రమాదంలో గృహంతో పాటు గృహంలోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ మంగళవారం ఉదయం అగ్ని ప్రమాద బాధితులు శరత్ బాబు, అమ్ములు దంపతులను పరామర్శించడంతో పాటు ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, గాదె భాస్కరరావు, బడే పిచ్చయ్య, బడే హనుమంతు, రేపల్లె ప్రతాప్ ,బడే వీరబాబు, కంచరపల్లి రమణ,బడే వీర వెంకటరావు, గుత్తి ప్రసాద్,విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీను , రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి, రేపల్లె ఈశ్వరరావు, పున్నయ్య చౌదరీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవల నాణ్యతపై రాజీ ప్రసక్తే లేదు

### జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి మండలంలోని పారాది గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ రాం సుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశా రు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తు న్న పోషకాహారం,సౌకర్యాలు,రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు.తనిఖీలో భాగంగా మంగళవారం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో టమాట పప్పు వండవలసి ఉన్న ప్పటికీ అది తయారు చేయకపోవడం గుర్తిం చిన కలెక్టర్ రాం సుందర్ రెడ్డి తీవ్ర అసంతృ ప్తి వ్యక్తం చేశారు,నిర్లక్ష్యానికి బాధ్యురాలైన అంగన్వాడీ కార్యకర్తను తక్షణ చర్యగా సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించా రు.అదేవిధంగా గత మూడు రోజులుగా అంగన్వాడీ కేంద్రంలో హాజరు నమోదు చేయకపోవడం పట్ల కూడా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత సీడీపీఓ కు షోకా జ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో అంగన్వాడీ సేవల నాణ్యతపై ఎలాంటి రాజీ లేదని, పిల్లల ఆరోగ్యం మరి యు పోషకాహారంపై నిర్లక్ష్యాన్ని అసలు సహించబోమని కలెక్టర్ రాం సుందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కాసేపు సరదాగా గడిపి పిల్లలతో ముచ్చటించారు...

# కార్తీక వనభోజనాల మహోత్సవం

## మనషుల మధ్య దూరాన్ని తగ్గిస్తోంది

- ●వీరశైవ లింగాయత్ కార్పోరేషన్ చైర్మన్ స్వప్న ఆధ్వర్యంలో కార్యక్రమం
- ●నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్తీక వనభోజన మహోత్సవం
- ●పార్టీ కోసం స్వప్న చేసిన కృషి వలనే చైర్మన్ పదవి వచ్చిందన్న ఎమ్మెల్యే

అనంతపురం ఎల్లో సింగం

నేటి ఆధునిక సమాజంలో కుటుంబం, బంధుత్వాల ప్రాధాన్యత తగ్గుతున్న క్రమంలో కార్తీక వనభోజనాల మహోత్సవం వంటి కార్యక్రమాలు మనషుల్ని దగ్గర చేస్తున్నాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని మూడవ రోడ్డులో గల జిఆర్ ఫంక్షన్ హాల్ నందు వీరశైవుల లింగాయతుల ఆత్మీయ సమ్మేళనం, కార్తీక వనభోజనాల మహోత్సవం ఘనంగా జరిగింది. వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉరవకొండ గవిమఠం ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర మహాస్వామి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో తాను ఎప్పుడు వీరశైవలింగాయతుల కార్యక్రమంలో పాల్గనలేదని.. తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల మనుషుల మధ్య దూరాలు పెరుగుతున్నాయని.. మన సంస్కృతి సాంప్రదాయల ప్రకారం నిర్వహించుకుని కొన్ని కార్యక్రమాలు జరగడం లేదన్నారు. ఇలాంటి వాటిలో కార్తీక వనభోజన మహోత్సవాలు ఇటీవల మళ్లీ సామాజిక వర్గాల వారిగా నిర్వహించుకోవడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఒక్క చోట చేసి వారి సాదక బాధకాలు చెప్పుకోవడం, అంతా ఒక కుటుంబంలో కలిసి పోవడం వంటివి చూస్తున్నామన్నారు. వీరశైవ లింగాయత్ లకు ఎలాంటి సహకారం అవసరం ఉన్నా తన నుంచి సహకారం ఉంటుందన్నారు. మరోవైపు వీరశైవ లింగాయత్



కార్పొరేషన్ ఛైర్ పర్సన్ గా మహిళా నాయకురాలు స్వప్నకు ఎలా అవకాశం వచ్చిందన్నది వివరించారు. ఆమెకు శ్రీశైలం బోర్డు ఛైర్మన్ లేదా బోర్డు మెంబర్ గా అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరినట్టు చెప్పారు. అయితే వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఆమెకు అవకాశం ఇస్తున్నట్టు చెప్పారన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వలనే వచ్చిందన్నారు. స్వప్న పార్టీకి కోసం చేసిన సేవలకు గాను ఈపదవి వచ్చిందన్నారు. ఆమె వీరశైవ లింగాయత్ ల అభ్యున్నతి కోసం పని చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆశాభావం వ్యక్తం చేశారు..

## సచివాలయ సిబ్బందికి ప్రజల పట్ల మర్యాద సేవా దృక్పథం తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం బొబ్బిలి పట్టణంలో ఉన్న సాయినగర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. సచివాలయంలో సిబ్బంది హాజరు, వివిధ శాఖల సేవల అమలు, రికార్డు నిర్వహణ, ప్రజలు పొందే సంక్షేమ పథకాల స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి సేవా దృక్పథం తప్పనిసరి అని, ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని జిల్లాకలెక్టర్ సూచించారు.



సమయపాలన పాటిం చాలని ఆదేశించారు. సచివాలయ స్థాయిలో చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రజలకు పెద్ద ఇబ్బందు లు కలిగించే అవకాశం ఉన్నందున, ప్రతి ఉద్యోగి తన బాధ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాం సుందర్ రెడ్డి హెచ్చరించారు. సేవలు అందజేయడంలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని, ప్రజ లకు సమయానికి, పారదర్శకంగా సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి సచివాలయం సిబ్బందికి ఆదేశించారు....

## మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన విక్కుర్తి



కోడూరు: ఎల్లో సింగం న్యూస్

పలు కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు. కోడూరు మండల పరిధిలోని నక్కవానిదారి గ్రామానికి చెందిన అప్పికట్ల కృష్ణ మూర్తి ( 91 ) అనారోగ్య కారణాలతో మరణించారు. మరణించిన విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ సోమవారం సాయంత్రం కృష్ణమూర్తి కుమారుడు సుబ్బారావు, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే అవనిగడ్డ మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీలో గల సర్దాకోడు గ్రామానికి చెందిన జంగం సుబ్బారావు కుమారుడు జంగం ఆదినారాయణ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ సోమవారం సాయంత్రం ఆదినారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో విక్కుర్తి రాంబాబు, మాజీ సర్పంచ్ అద్దంకి నారాయణ, రేపల్లె ప్రతాప్, ఒడుగు సుబ్బారావు, జంగం శ్రీనివాసరావు, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు,బర్మా బుజ్జి, రేపల్లె ఈశ్వరరావు, రేపల్లె ముసలయ్య పున్నయ్య చౌదరీ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ 97వ ఆత్మగౌరవ దినోత్సవం

### నిరుద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేపించిన రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్,రవికుమార్

ఉమ్మడి కర్నూలు జిల్లా ఎల్లో సింగం

కర్నూలు బిర్లా కాంపౌండ్ లోని విజేత కోచింగ్ సెంటర్లో 97వ రాయలసీమ నామకరణ ఆత్మగౌరవ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగుల సమక్షంలో మంగళవారం రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ రాథోడ్,రవికుమార్ కేక్ కట్ చేపించడం జరిగింది .ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ కృష్ణ రాథోడ్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రవికుమార్ మాట్లాడుతూ 1928 నవంబరు 17%-%18 తేదీల్లో నంద్యాలలో జరిగిన ఆంధ్రమహాసభలో "దత్తమండలం"కు బదులుగా "రాయలసీమ" అనే పేరును ప్రతిపాదించడం చారిత్రక ఘట్టంగా నిలిచిందన్నారు. 1928 నవంబరు 18 ఉదయం జరిగిన ప్రథమ దత్తమండల సమావేశంలో అనంతపురం కాలేజీ అధ్యాపకుడు చిలుకూరి నారాయణరావు ఈ ప్రాంతానికి "రాయలసీమ" అనే పేరు మరింత గౌరవప్రదమని ప్రతిపాదించారు. సెప్టెంబర్ 8,1928న ఆయన రచించిన "దత్త" గేయంలో ఈ నేల దత్త కాదు, మహత్తమమైన సీమ అని వర్ణించారు. చరిత్రలో "రాయలసీమ" అనే పదం మొదటగా మట్ల



అనంతభూపాలుడి ఆస్థానంలోని "అభిషిక్తరాఘవీయం" కావ్యంలో కనిపించినట్లు తెలియజేశారన్నారు. సీమ వాసులు ఏకగ్రీవంగా ఆమోదించడంతో ప్రాంతానికి శాశ్వతంగా 'రాయలసీమ' అనే పేరు ఏర్పడిందన్నారు. ఈ పేరు ప్రచారంలోకి రావడానికి పప్పూరు రామచార్యులు తన పత్రిక శ్రీ సాధన ద్వారా టాగ్లైన్ వాయిస్ ఆఫ్ ద రాయలసీమగా ప్రధాన పాత్ర పోషించారన్నారు. రాయలసీమ హక్కుల కోసం నీళ్లు నిధులు నియామకలకై పోరాటం కొనసాగుతుందని అన్నారు.

## ఉన్సీగానీపల్లి గ్రామ పంచాయతీ సమన్వయ కమిటీ

కుప్పం నవంబర్ 18(ఎల్లోసింగం)



రామకుప్పం మండలం ఉన్సీగానీపల్లి గ్రామ పంచాయతీ ఆనిగానూరు గ్రామంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అమ్మగారి పర్యటన ఏర్పాట్లను పీఎంకే ఉడా చేర్మెన్ సురేష్ బాబు మరియు రామకుప్పం పార్టీ నాయకులు మరియు గ్రామ పంచాయతీ సమన్వయ కమిటీ తో సమావేశం జరిగింది మేడం గారి పర్యటన లో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరడమైనది.
ఈ కార్యక్రమంలో రామకుప్పం ముఖ్య నాయకులు మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామిత్వ గ్రామసభ కార్యక్రమం

కుప్పం నవంబర్ 18(ఎల్లోసింగం)

క్రిష్ణదాసనపల్లి పంచాయతి లో నిర్వహించిన స్వామిత్వ గ్రామసభ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ మహేంద్ర , వార్డు మెంబర్ ఐ.టీడీపీ బాలాజీ,సుబ్రమణ్యం,స్థానిక సర్పంచ్ , బూత్ ఇంచార్జీ లు పంచాయతి సెక్రటరీవెంకటేష్, వీఆర్వో మదన్,సచివాలయం సిబ్బంది ,మహిళలు,



రైతులు అందరూ పాల్గొన్నారు

# కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పర్యటన



**కుప్పం నవంబర్ 18 (ఎల్లో సింగం):**
కుప్పం నియోజకవర్గ పరిధిలో నారా భువనేశ్వరి పర్యటన సందర్భంగా కుప్పం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నా యుడు సొంత నియోజకవర్గమైన కుప్పం మరియు పరిసర ప్రాంతాల్లో నారా భువనేశ్వరి నాలుగు రోజులపాటు పర్యటించనున్నట్లు తెలిపారు. తొలి రోజు బుధవారం మధ్యానం నుంచి రాత్రి వరకు గుడుపల్లి మండల ద్రవిడ విశ్వ విద్యాలయం ప్రాంగణంలో విద్యార్థులతో, అలీఫ్ ప్రాజెక్ట్ పై మహిళలతో ముఖాముఖి నిర్వహించి, అనంతరం మల్లపకొండలో కార్తీక దీపోత్సవంలో పాల్గొననున్నట్టు తెలిపారు. రెండో రోజు గురు వారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కుప్పం డీకే పల్లెలో జలహారతి కార్యక్రమం ఉంటుం దని, అనంతరం ఎన్టీఆర్ హౌసింగ్ భూమిపూజలో పాల్గొని, కేజీబీవి పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి, కొత్తగా నియమిత డీఎస్సీ ఉపాధ్యాయులతో సమావేశం జరిగేలా ప్రణాళికలు రూపొందించబడ్డాయన్నారు. మూడో రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు కడపల్లి నివాసంలో ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరిస్తారని, అక్కడి నుంచి ఏపీఎస్ఆర్టీసీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత బస్సు ద్వారా మహిళలతో పాటు తుమీసి పెద్ద చెరువు చేరుకుంటారని, అనంతరం శాంతిపురం మండలం పెద్ద చెరువులో జలహారతి కార్యక్రమం ఉంటుందన్నారు. తరువాత కేనుమాకనపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు. నాలుగో రోజు కార్యక్రమాలు శనివారం ఉదయం కనకనాచమ్మ దేవాలయ సందర్శన, పూజా కార్యక్రమం అనంతరం పలారు నదిలో పడవ ప్రయాణం చేస్తారని, తరువాత నాయనూరు గ్రామానికి చేరుకొని మహిళలతో ముఖాముఖి కార్యక్రమ అనంతరం పిఎస్ఎమ్ ఫామ్ హౌస్‌లో భోజన కార్యక్రమంలో పాల్గొననున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ట్రైసైకిళ్లు, తోపుడు బండ్లు పంపిణీ చేసి, డీఎస్సీ ఉత్తీర్ణులను సన్మానించే కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. నారా భువనేశ్వరి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కోరారు.

# అంగన్వాడి కేంద్రాలకు మెయిన్ హొదా సిబ్బందికి పదోన్నతి - జీతం పెంపు

**కుప్పం నవంబర్ 18 (ఎల్లో సింగం):**



రాష్ట్ర ప్రభుత్వ నూతన నిర్ణయంతో మినీ అంగన్వాడీలు మెయిన్ అంగన్వాడీలుగా అప్గ్రేడ్ కావడం జరిగింది. ఈ విషయమై ఆనందం వ్యక్తం చేసిన కుప్పం మండలంలోని అంగన్వాడీ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబురాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో కుప్పం నియోజకవర్గ పరిధిలోని 124 మినీ అంగన్వాడి కేంద్రాలు మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ అవడం జరిగిందన్నారు. ఈ ఈ కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బందికి సైతం పదోన్నతి లభించినట్టు తెలిపారు. పదోన్నతి పొందిన అంగన్వాడి సిబ్బంది ఇప్పటివరకు 7వేల రూపాయలు జీతం తీసుకుంటుండగా ఇకపై 11500 రూపాయల జీతం తీసుకోనున్నట్టు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రేమతో సేవలందిస్తూ, ఆరోగ్యం, పోషకాహారం, పాఠశాల పూర్వ విద్య అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తెలిపారు. సేవాభావంతో పని చేసే అంగన్వాడి సిబ్బంది కృషి వల్లే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లు గ్రామస్థాయికి చేరుతున్నాయని, వారి సేవలను గుర్తించి ముఖ్యమంత్రి వారికి ఇచ్చిన హామీల ను నెరవేర్చినట్లు తెలిపారు. అంగన్వాడి సిబ్బంది సైతం ముఖ్యమంత్రి చేసిన సాయాన్ని గుర్తుంచుకొని తమ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పూర్తిస్థాయిలో పిల్లలకు సేవలు అంది స్తూ, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలని సూచించారు. అనంతరం పలువురు అంగన్వాడి సిబ్బంది మాట్లాడుతూ తమ ఇబ్బందులను గుర్తించి, తమకు పదోన్నతి కల్పించడమే కాకుండా జీతభత్యాలను సైతం పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, కడ అడ్వైజరీ కమిటీ మెంబర్ రాజ్ కుమార్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పానికి కృష్ణమ్మ నీరు - రైతాంగానికి నూతన శకం



**కుప్పం నవంబర్ 18 (ఎల్లో సింగం):**
కుప్పం మార్కెట్‌యార్డు ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఎంసీ చైర్మన్ జీఎం రాజు మాట్లాడుతూ హంద్రీ-నీవా కాలువ ద్వారా కుప్పానికి కృష్ణమ్మ జలాలను అందిం చడం ద్వారా రైతాంగానికి గొప్ప వరం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నీరు కుప్పం వ్యవసాయ రంగానికి కొత్త జీవం పోసే మైలురా యి అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న అన్నదాత పథకం వర్చువల్ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46,62,094 మంది రైతులకు మొత్తం 3074 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయనుండగా, ప్రతి రైతు ఖాతాలో 7000 రూపాయలు జమ కానున్నట్లు తెలిపారు. కుప్పం నియోజకవర్గ పరిధిలో 36,473 మంది రైతులకు మొత్తం 20 కోట్ల రూపాయ లు నేరుగా జమ కానున్నాయని వెల్లడించారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై వర్చువల్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, కూటమి నాయకులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భువనమ్మ పర్యటనను విజయవంతం చేయండి

## - 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్

**కుప్పం నవంబర్ 18 (ఎల్లో సింగం):**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రష్టి నారా భువనేశ్వరి కుప్పం పర్యటనను విజయవంతం చేయాలని 11 వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ సూచించారు. భువనమ్మ పర్యటన సందర్భంగా ఆయన పట్టణ పరిధిలోని 11వ క్లస్టర్ దళవాయి కొత్తపల్లి ప్రాంతంలోని అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి ఫలితంగా కుప్పం పట్టణానికి కృష్ణాచలాలు వచ్చిందని తెలియజేస్తూ, ముఖ్య మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కృష్ణ జలాలతో కుప్పం పట్టణానికి త్రాగునీరు అందిస్తున్న దళవాయి కొత్తపల్లి చెరువును నేను పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వర్షాలు కురిస్తే గాని నిండని



చెరువు, నేడు బాబు కృషి ఫలితంగా కృష్ణ జలాలతో దలవాయి కొత్తపల్లి చెరువు పరవళ్ళు తొక్కడం ఆనందంగా ఉందన్నారు. చెరువు మరవ ప్రారంభమైన సమయంలోనే భువనమ్మ కుప్పం విచ్చేయడంతో దలవాయు కొత్తపల్లి చెరువులో కృష్ణ జలాలకు భువనమ్మ జల హారతి ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి, భువనమ్మకు ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెస్తకుల కార్పొరేషన్ డైరెక్టర్ తీరుమగల్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, డీకేపల్లి మాజీ వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నబి, యూనిట్ ఇన్చార్జీలు డీకే పల్లి మణి, సుభాన్ బాబు తదితరులతోపాటు తెలుగు మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కేసీ ఆసుపత్రి వైద్యులకు ఘనసన్మానం

**కుప్పం నవంబర్ 18 (ఎల్లో సింగం):**
కుప్పం పట్టణంలో వైద్య సేవల రంగంలో విశేష సేవలు అందిస్తున్న కేసీ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ మంజునాథ్, డాక్టర్ బాలాజీలకు స్థానిక మెడికల్ స్టోర్ యజమానులు మంగళవారం ఘనసన్మానం నిర్వహించారు. పట్టణంలోని ఒక ప్రైవేటు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైద్యవృత్తి నిపుణులు, మెడికల్ షాపుల యజమానులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ దుకాణదారులు మాట్లాడుతూ ప్రాంతీయంగా ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఎన్నో ప్రాణాలను రక్షించడంలో కేసీ ఆసుపత్రి వైద్యులు ముందుండే విధానం ప్రశంసనీయ మని అన్నారు. ఇటీవల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కుప్పం శాఖ అధ్యక్షుడిగా డాక్టర్ మంజునాథ్ ఎన్నికవడం, అలాగే తెలుగుదేశం పార్టీ వైద్య విభాగం కుప్పం నియోజకవర్గ అధ్యక్షుడిగా డాక్టర్ బాలాజీ బాధ్యతలు స్వీకరించడం స్థానిక వైద్యరంగానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.



ఈ సందర్భంగా సన్మానితులు డాక్టర్ మంజునాథ్, డాక్టర్ బాలాజీలు మాట్లాడుతూ కుప్పం ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలి పారు. వైద్య సేవలను మరింత విస్తృతం చేసి, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సదుపాయాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. బాధ్యతలు పెరిగిన కొద్దీ సేవా భావం కూడా మరింత పెరిగి, ప్రజల ఆరోగ్య రక్షణే తమ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్ర మంలో పలువురు మెడికల్ దుకాణాల యజమానులు, కేసీ ఆసుపత్రి సిబ్బంది, ప్రముఖులు మునిరత్నం, మోహన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్కునత్తం మణికి ఘన సన్మానం

**కుప్పం నవంబర్ 18 (ఎల్లో సింగం):**
రాష్ట్ర మొదలి యార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణిని స్థానిక నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాంబశివం, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, నడుమురు జె కె సంతోష్, హైదర్, విభూషణ్, వేడి, మనోహర్, నాగరాజు, సుబ్రమణి, కృష్ణమూర్తి, బీరప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు చెక్కునత్తం మణి సామాజిక వర్గాల పురోగతికి విశేషంగా కృషి చేస్తూ ప్రజల్లో నమ్మకం సంపాదించారని అభినందించారు. ప్రజల అంచనాలను నెరవేర్చేలా మరింత సేవలు చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో సైతం పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసినట్టు



తెలిపారు. ఆయన శ్రమను గుర్తించడం పార్టీ అధిష్టానం అతనికి సముచిత స్థానాన్ని కల్పించడం ఆనందంగా ఉందన్నారు. అతను భవిష్యత్తులో మరిన్ని పదవులను చేపట్టి, ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ఇంటి ఇంటికే చేరిన ఉచిత రక్తపరీక్షలు

**కుప్పం నవంబర్ 18 (ఎల్లో సింగం):**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పం పట్టణంలోని 20వ వార్డులో ఇంటి ఇంటికీ వెళ్లి ఉచిత రక్తపరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. మండల పరిధిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజలకు మొత్తం 49 రకాల రక్తపరీక్షలు పూర్తిగా ఉచితంగా అందించబడాయి. ఈ శిబిరాన్ని మొదట స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షుడు పి.ఎస్. మునిరత్నం, పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు ప్రారంభించారు. ప్రజల ఆరోగ్య భద్రత, వ్యాధుల ముందస్తు గుర్తింపునకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 వ వార్డు కౌన్సిలర్ సోమశేఖర్, వన్యకుల క్షత్రియ సంఘ రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్, రెస్కో డైరెక్టర్ శివ, గంగమ్మగుడి డైరెక్టర్ జయరాం నాయుడు, 20 వ వార్డు అధ్యక్షుడు శ్రీధర్, బూత్ ఇంచార్జి లోకేష్, మాజీ వార్డు సభ్యుడు కొత్తపేట కిరణ్‌కుమార్, సహాయక యూనిట్ సభ్యుడు వెంకటరమణ, నాయకులు లోకనాథం, సురేష్, ప్రసాద్, దేవ తదితరులు పాల్గొన్నారు.





# చంద్రబాబు పరిశ్రమల దిశలో దూకుడు

## -రాష్ట్రానికి గ్లోబల్ గుర్తింపు లక్ష్యం :- మేడా

◆17 నెలల కాలంలో 20 ఇండస్ట్రియల్ పాలసీలు

◆యువతకు భారీగా ఉద్యోగావకాశాలు సృష్టించనున్న ప్రభుత్వం

నందలూరు నవంబర్,18 (ఎల్లో సింగం ప్రతినిధి)
జగన్‌రెడ్డి ప్రభుత్వ విధానాల వల్ల భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన పరిశ్రమలు, ఊపిరి పీల్చుకోలేని హీరూ ఫ్యూచర్స్, రెన్యూ,ఎబిసి లాంటి కంపెనీలను తిరిగి రాష్ట్రంలో స్థిరపరిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి ఎంతో కీలకం అవుతున్నాయని నాయకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకకార్యాచరణను చేపట్టింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డిమాట్లాడుతూ గత 17 నెలలలోనే 20 ఇండస్ట్రియల్ పాలసీలను ప్రకటించడం ద్వారా ప్రభుత్వ నిబద్ధత ఏస్థాయిలో ఉందో స్పష్టమవుతోంది అని.పరిశ్రమల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుందినీ.సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి అని.రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణం, వేగవంతమైన పారదర్శక పరిపాలన,ఆన్‌లైన్ సేవల ఆధారిత వ్యవస్థను బలోపేతం చేస్తూ,ఉపాధి అవకాశాలు విస్తరించేందుకు ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు.రాబోయే రోజుల్లో లక్షలాది ఉద్యోగాలు రాష్ట్ర యువతకు లభించే అవకాశం ఉందని.ఇప్పటికే పలు కంపెనీలు ఏపీలో పెట్టుబడుల కోసం ముందుకు వస్తుండటం ఎంతో సంతోషకరం అని పేర్కొన్నారు.పరిశ్రమలకు కావాల్సిన మౌలిక వసతులు,పారదర్శక విధానాలు,శాంతి భద్రతలు, నైపుణ్య శిక్షణ ఇవన్నీ సమగ్రంగా అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఇండస్ట్రీస్ హబ్ గా నిలుస్తుందిని.పరిశ్రమలు రావడం వల్ల ఉద్యోగాలు మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాల వరకు ఆర్థిక లావాదేవీలు,జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అని అన్నారు.ప్రభుత్వం తీసుకొస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్కిల్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ, ఆంత్రప్రెన్యూర్‌షిప్ వైపు ముందుకు రావాలి" అని సూచించారు.



# విశాఖ స్టీల్ ప్లాంట్ ను పోస్కో సంస్థకు అమ్మేయాలనుకున్నప్పుడు

## జగన్‌కు కార్మికుల కష్టసుఖాలు గుర్తురాలేదా? : ప్రత్తిపాటి

●కష్టపడితేనే సంస్థలకైనా, వ్యక్తులకైనా మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పడమే చంద్రబాబు తప్పా? : ప్రత్తిపాటి

●గత పాలకులు ఉక్కు ఫ్యాక్టరీని లేపేసి రాజధాని కడతామన్నప్పుడు విశాఖ ఉక్కు పరిరక్షకులు నోరేత్తలేదేం? : ప్రత్తిపాటి

●విశాఖ స్టీల్ ప్లాంట్ ను గంపగుత్తగా రూ. 500 కోట్లకే పోస్కో సంస్థకు దారాధత్తం చేయాలని చూసిన జగన్ అండ్ కో విషప్రచారాన్ని ప్రజలు ఎప్పటికి నమ్మరు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట ఎల్లో సింగం
రాష్ట్ర ప్రగతికి అడ్డుపడే రాజకీయ అజ్ఞానులు, కాలానుగుణంగా మారుతున్న అభివృద్ధి సాధ్యాసాధ్యాల గురించి తెలియని మందబుద్ధులే విశాఖ ఉక్కుపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తున్నారు. కష్టపడితేనే సంస్థలకైనా, వ్యక్తులకైనా మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పడం తప్పెలా అవుతుందో వారు సమాధానం చెప్పాలి. ఒక పబ్లిక్ సెక్టార్ సంస్థకు గతంలో దేశంలో ఏ ప్రభుత్వం, ఏ నాయకుడు చేయని సాయం చంద్రబాబు చేశారనే నిజాన్ని గ్రహించాలి.

**అప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెట్టి.. ఇప్పుడు నీతివాక్యాలా?**

అధికారంలో ఉన్నప్పుడు ఏకంగా స్టీల్ ప్లాంట్ ఆస్తులు, భూములు అమ్మకానికి పెట్టిన జగన్ %డ% కో నేడు నీతి వాక్యాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మొత్తం ఉక్కు ఫ్యాక్టరీనే గంపగుత్తగా రూ. 500 కోట్లకే పోస్కో సంస్థకు దారాధత్తం చేయాలని చూసిన వారు నేడు పోసుకోలు కబుర్లతో రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారనే నిజం ప్రజలకు తెలియంది కాదు. గత పాలకులు ఉక్కు ఫ్యాక్టరీని లేపేసి ఆ ప్రాంతంలో రాజధాని కడతామన్నప్పుడు విశాఖ ఉక్కుపరిరక్షకులు, కార్మిక పక్షపాతులు నోరేత్తలేదేమి?

**విశాఖ ఉక్కు పేరెత్తే అర్హత జగన్ కు వైసీపీకి లేదు.**

వాజ్ పేయ్ హాయాం నుంచి మోదీ పాలన వరకు విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు చంద్రబాబు ఎంతో కృషి చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీనేతలు విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కృషిచేశారు. ప్లాంట్ ను కాజేయాలని చూసిన జగన్ దుర్మార్గాన్ని పటాపంచలు చేస్తూ కేంద్రాన్ని ఒప్పించి, రాష్ట్రప్రభుత్వ రాయితీలతో కలిపి చంద్రబాబు రూ.14 వేల కోట్ల వరకు సాయం అందేలా చూశారు. అంతకుముందు వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్నప్పుడే స్టీల్ ప్లాంట్ నష్టాల భర్తీకి రూ.1350 కోట్లు అందించింది చంద్రబాబు కాదా? మరోసారి రూ.1400 కోట్ల ప్యాకేజీ మంజూరు చేయించి ప్లాంట్ మనుగడను కాపాడింది ముమ్మాటికీ ముఖ్యమంత్రి చంద్రబాబే. ప్రభుత్వ సాయం, సహకార సద్వినియోగంతో సంస్థను వృద్ధి చేస్తేనే కార్మికులు, వారి కుటుంబాలకి ఉజ్వల భవిష్యత్ ఉంటుందనే



ప్రభుత్వ సాయం, సహకార సద్వినియోగంతో సంస్థను వృద్ధి చేస్తేనే కార్మికులు, వారి కుటుంబాలకి ఉజ్వల భవిష్యత్ ఉంటుందనే అందరూ అంగీకరించాల్సిన వాస్తవం. ప్రభుత్వాలు, నాయకులు ప్లాంట్ మనుగడకోసం ఉదారంగా అందించే సాయాన్ని, కొందరు తమస్వార్థ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం ఎంతవరకు సబబో విజ్ఞులైన ప్రతి ఒక్కరూ ఆలోచించాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో హితవుపలికారు.

## అండర్ - 14 జిల్లా స్థాయి బాల బాలికల క్రీడా ఎంపికలను ప్రారంభించిన ప్రభుత్వ విప్..






పార్వతీపురం ఎల్లో సింగం
పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో మంగళవారం నాడు హెచ్ గ్రౌండ్ క్రీడా మైదానంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, జిల్లా స్థాయి బాలబాలికల వాలీబాల్ క్రీడా ఎంపికలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరి గారు ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే గారు రిబ్బన్ కట్ చేసి, వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడా ఎంపికలను ప్రారంభించారు. బాల బాలికలు స్నేహపూర్వకంగా ఎంపికలో పాల్గొనాలని అన్నారు. క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. అండర్ 14 బాల బాలికలకు ఈనెల 18వ తేదీన వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి జట్లను ఎంపిక చేయనున్నామని వ్యాయామ ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని నాలుగు డివిజన్లు( విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, చీపురుపల్లి)లో గల పాఠశాలల నుండి బాల బాలికలు పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన జట్లు గుంటూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కద్రక కళావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఎంఈఓ-2 భీముడు, తహసిల్దార్ శేఖరం, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, బిజెపి మండల కన్వీనర్ కద్రక అప్పలస్వామి, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కె నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి పి చంద్రమోహన్, పార్వతీపురం డివిజన్ ఇంచార్జ్ వైకుంఠరావు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు వాసుదేవరావు, కురుపాం నియోజకవర్గ గేమ్స్ ఇంచార్జ్ మాధవరావు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ మాధవరావు, సురేష్, గిరి, మురళి, నాయకులు దామోదర్ రావు, రాజు, భాస్కర్ రావు, రామారావు, చిన్న, రాజేష్, రాజు, జయంత్, రామారావు, కామేష్, సురేష్, బాలు, దొరబాబు, కురుపాం, గుమ్మలక్ష్మీపురం వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 41మంది కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి

### - కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..




కావలి:ఎల్లో సింగం
వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నెల్లూరు జిల్లా,కావలి నియోజకవర్గం లోని 758 మంది కి ఇప్పటి వరకు రూ. 6,58,26,582 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో 41 మంది లబ్ధిదారులకు రూ. 27,28,936 చెక్కులు అందజేశారు.రాష్ట్రంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమన్నారు. వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారు. మొత్తం 1078 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 758 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి కావలి నియోజకవర్గం ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ పథకాలు ఇస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో జిల్లాలోనే ప్రథమ స్థానం లో ఉందన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## భరోసా సెంటర్ ఎస్సై చల్లా అరుణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం టౌన్ .భరోసా సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలు,పోక్సో చట్టం,సోషల్ మీడియా/మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు,పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తదితర అంశాలపై ప్రాముఖ్యతను ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా %×ఋాజ% నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భరోసా సెంటర్ ఎస్సై అరుణ వివరించారు.అదేవిధంగా భరోసా బృందానికి చెందిన కో-ఆర్డినేటర్ రేణుక,లీగల్ సపోర్ట్ పర్సన్ శిరీష సభ్యులు అంబికా,రమాదేవి,మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ సంధ్యారాణి, రిసెప్షనిస్ట్ అనూష లు తమ తమ బాధ్యతలు వారు అందిస్తున్న సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య అధికారి డా.ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అనూరాధ,మహిళ,శిశు ,వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారులు మరియు సిబ్బంది,సఖి సిబ్బంది,మహిళా సాధికరికత కేంద్రం సిబ్బంది,ఆశా వర్కర్లు,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు,మొత్తం 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖాలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

## మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేసిన సిబ్బంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో తాము క్రియాశీలక భాగస్వాములు అవుతామని, డ్రగ్స్‌కు దూరంగా నిలిచి మత్తు పదార్థాల రహిత జీవనశైలిను అనుసరిస్తామని ప్రతిజ్ఞ వ్యక్తం చేశారు. జిల్లా ప్రజల్లో ఎవ్వరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు జాగృతి కల్పించడానికి కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, నిల్వ లేదా అక్రమ రవాణా వంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందజేస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, సుదర్శన్ సూపరింటెండెంట్, మోహన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించండి.**

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా అధికారి ఎం.పరంధామ రెడ్డి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : తెలంగాణ ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్స్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొన్న జిల్లా రెజ్లింగ్ జట్టు పలు కేటగిరీలలో పలువురు జాతీయ స్థాయి క్రీడాకారులతో తలబడి అత్యంత ప్రతిభ కనబరిచి 87 కేజీల బాలుర విభాగంలోఏ. వెంకటప్రసాద్ వెండి పతకం, బాలికల 53 కేజీల బాలికలు విభాగంలో యు.సంధ్య వెండిపతకము,50 కేజీల బాలికల విభాగంలో టీ.మానస కాంస్య పతకం గెలుపొందారు రాష్ట్రస్థాయిరెజ్లింగ్ పోటీలలో పతకాలు గెలుపొందిన క్రీడాకారులను ఈరోజు జిల్లా క్రీడా అధికారి ఎం.పరంధామ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగ సీతారాములు క్రీడాకారులను అభినందించారు .ఈ సందర్భంగా జిల్లా క్రీడా అధికారి ఎం. పరంధామ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అన్ని రకాల క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడా సామాగ్రిని అందజేయడం జరిగింది బాల,బాలికలు వాటిని సద్వినియోగం చేసుకొని మంచి క్రీడాకారులుగా రాణించి జిల్లా ఖ్యాతిని చాటాలని ఆయన సూచించారు.టి.పి.సి.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగ సీతారాములు మాట్లాడుతూ బాల, బాలికలు యువతి, యువకులందరూ కూడా చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా క్రీడాకారులుగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకువస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ ,క్రీడల కార్యాలయం సిబ్బంది తిరుమలరావు, ఫిజికల్ డైరెక్టర్ డి.శ్వేత పలువురు కోచ్ లు, సీనియర్ క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి సింగరేణి టెన్నిస్ పోటీలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రగతి మైదాన్ లో సింగరేణి తెలంగాణ రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలు ప్రారంభమైనాయి. భూపాలపల్లి ,బెల్లంపల్లి, రామగుండం, కొత్తగూడెం వివిధ ప్రాంతాల నుండి సింగరేణి క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ క్రీడలకు ముఖ్యాతిది గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ టౌనమెంట్ కి విచ్చేసిన క్రీడలారులందరికీ క్రీడా స్ఫూర్తి తో ఈ యొక్క టోర్నమెంట్ దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.ఇంత చక్కటి మైదానం ఏర్పాటుచేసిన ప్రభుత్వానికి ధన్యవాదం తెలిపారు,జిల్లాలో టెన్నిస్ అట చాలా మంది పిల్లలు నేర్చుకుంటున్నారు,అతి త్వరలో రాష్ట్ర స్థాయి మరియు అల్ ఇండియా స్థాయి టోర్నమెంట్లు మనము ప్రాతినిధ్యం వహించబోతున్నామని తెలిపారు ఈ కార్యక్రజమ్మనికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టెన్నిస్ ఉపాధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు,డాక్టర్ కనకరాజు,నానా ఫర్నవీసీ, చలం, సుందరరాజు,రాంబాబు, శేఖర్,బాబర్,సురేష్,కృష్ణారెడ్డి ,మురళి,శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాల్వంచలో జరిగే ఇందిరాగాంధీ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



పాల్వంచ మండలం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు కార్యకర్తలకు విజ్ఞప్తి!పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,మాజీ ప్రధాని,దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రేపు అనగా 19-11-2025 తేదీ బుధవారం ఉదయం 9.30 గంటలకు స్థానిక దమ్మపేట సెంటర్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమము మరియు పొంగులేటి క్యాంపు కార్యాలయం లో కేక్ కటింగ్ ఏర్పాటు చేయబడినది. కావున కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు.

# రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ మరియు రామవరం కమ్యూనిటీ హాల్ నందు మెరుగైన వసతులు కల్పించాలని

**కొత్తగూడెం ఏరియా జి.ఎం ను కలిసిన.కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు రామవరం కమ్యూనిటీ హాల్ నందు మెరుగైన వసతులు కల్పించాలని ఉద్యోగులు ఉద్యోగుల కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ను కోరడమైనది, రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు వాకింగ్ ట్రాక్, మరియు వెహికల్స్ పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్న సందర్భంగా రున్నింగు ట్రాక్ మరియు ఆటలు వీక్షించడానికి గ్యాలరీలు ఏర్పాటు చేయాలని, అదే విధంగారామవరం కమ్యూనిటీ హాల్ నందు బోరింగ్ కు పంపు మోటార్ బిగించాలని, కమ్యూనిటీ హాల్ నందు ఏ/సీలు బిగించాలి, అలాగే పార్కింగ్ స్థలంలో చుట్టూ గోడలపై, సోలార్ మెష్ ఏర్పాటు చేయాలి, కమ్యూనిటీ హాల్ ఓపెన్ స్టేజ్ ఎదురుగా ఉన్న స్థలంలో లెవెల్ చేయించి ఫ్లోరింగ్ చేయాలని, కోతుల బెడద ఎక్కువ ఉన్నందున కమ్యూనిటీ హాల్ చుట్టూ ఉన్న గోడలపై సోలార్ మెష్ ఏర్పాటు చేయాలి, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే కోతులు రావడానికి అవకాశం ఎక్కువ ఉంది, కమ్యూనిటీ హాల్ ఎంట్రన్స్ నందు రెండవ గేట్ ఏర్పాటు చేయాలి, ఆవులు జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలి, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలి, డైనింగ్ మరియు కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలి, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు చేయాలి, కొత్తగూడెం ఏరియాలో చుట్టుపక్కల ఉన్న కార్మిక కుటుంబాలు కోరుచున్నారు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా పైన తెలిపిన పనులను త్వరగా పూర్తి చేయించాలని కోరడమైనది

# బొబ్బిలిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణంలోని మంగళవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు తాగి వాహనాలను నడిపి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా రు. ఎంత అవగాహన కల్పించిన వారిలో మార్పు రావడంలేదని, అలాంటి వారిని వది లే ప్రసక్తి లేదని పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్ తెలిపారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞాన ప్రసాద్, సిబ్బం ది పాల్గొన్నారు..

# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రేవంత్ రెడ్డి రాక

- కొత్తగూడెంలో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి.
- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం.
- డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు.
- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.

**డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు**

మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది.

**ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం**

సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ**



కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు. 300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.

**యువతకు ఉపాధి - జిల్లాకు అభివృద్ధి**

వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య%-%పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# ప్రజలభాగస్వామ్యంతో శత వసంతోత్సవాలాను జయప్రదం చేద్దాం

**-ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టాలి**

**-ఈనెల 21న భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర ప్రచార జాతాలు.**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం :ప్రజలభాగస్వామ్యంతో సిపిఐ శాతవాసంతోత్సవాలను, డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన కొత్తగూడెం టౌన్, సుజాతనగర్, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ముఖ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సిపిఐ వంద సంవత్సారాలు పూర్తి చేసుకుంటున్న సందర్గంగా జాతీయ స్థాయి ముగింపు వేడుకలు, బహిరంగ సభ ఖమ్మం నగరం వేడుకవుతోందని, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు జిల్లా నుంచి లక్ష మందిని తరలించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వందేళు ్లగా పేద, బడుగు, బహీన వర్గాలకు, రైతులకు, కార్మికవర్గానికి సిపిఐ అందిస్తున్న సేవలు, ప్రజా పోరాటాలను ప్రజలకు వివరించేవిధంగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఖమ్మం నగరంలో ఐదు లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు, 40దేశాలకు చెందిన కమ్యూనిస్టు ప్రతినిధులు పాల్గొంటున్నారని సాబీర్ పాషా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్లో ప్రారంభమైన రెండు రాష్ట్ర ప్రచార జాతాలు ఈ నెల 21న జిల్లాలో ప్రవేశిస్తాయని, జిల్లాలోని పలు మండలాల్లో ఈ ప్రచారజాతాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభ సందర్భంగా జిల్లా వ్యాపితంగా పది కేంద్రాల్లో జనసేవాదళ్ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని, మూడు వేల మంది యువకులను జనసేవాదళంగా సిద్ధంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్యా దస్రు, ఎస్ కె ఫహీమ్, మండల కార్యదర్శులు గుండెపిన్ని వెంకటేశ్వర్ రావు, దీటి లక్ష్మీపతి, కొమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి దిశా నిర్దేశం కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానీయులు

### డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో మాట్లాడిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

భారతదేశానికి దిశా నిర్దేశం కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఈ రోజుల్లో దళిత కుటుంబాలన్నీ ఆనందంగా గడుపుతున్నాయి అంటే దానికి ప్రత్యేక కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితమేనని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సీతానగరం మండలం నిడగల్లు గ్రామంలో గల కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిగా పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర విచ్చేశారు. ముందుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, మేళతారాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానీయులని, ఆయన పోరాట ఫలితంగానే మనకు రాజ్యాంగం వచ్చిందని అన్నారు. జై భీమ్ అన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు మనసులో ఉంచుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారికే ఓటు వేయాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక హాకింగ్స్ పాఠశాల నందు' 'అశోకా అచీవర్స్ అవార్డు"

## గ్రహీత షబ్బీర్ కు ఘన సన్మానం"



కుప్పం నవంబర్ 18/ ఏ సింగం

కర్ణాటక , బెంగళూరులో "అశోకా గ్రూప్ ఆఫ్ కంపెనీ" నిర్వహించిన "ర్యాంక్ నెంబర్ వన్ ఇన్ ద వరల్డ్ టాప్ ఎడ్ టెక్ రైసింగ్ స్టార్స్ ఆఫ్ 2025 బై టైం అండ్ స్టాటిస్టా" కార్యక్రమంలో సుమారు రెండు వందల పాఠశాలల ప్రముఖులు, ప్రతినిధులు పాల్గొన్నారు.అందులో స్థానిక హాకింగ్స్ పాఠశాల నుండి ప్రధానాచార్యులు (ప్రిన్సిపల్) మరియు దర్శకులు అయిన షబ్బీర్ పాల్గొనగా అశోకా గ్రూప్ ఆఫ్ కంపెనీ వారు షబిర్ ను ప్రశంసిస్తూ విద్యాబోధనలో ప్రావీణ్యం కలిగిన వారిలో షబిర్ ఒకరని ప్రబోధిస్తూ,అభినందిస్తూ అవార్డు అందజేయడం జరిగింది. హాకింగ్స్ పాఠశాల కరస్పాండెంట్, వ్యవస్థాపకులు హాఫీజ్ మాట్లాడుతూ జ్ఞానం, విజ్ఞానం, స్థితప్రజ్ఞత కలిగిన పాఠశాల ప్రధానాచార్యులు, దర్శకులు షబిర్ ఈరోజు ఈ అవార్డు గ్రహించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇంకా షబిర్ ఉద్దేశించి మాట్లాడుతూ విధిపట్ల నిబద్ధత,పట్టుదల, ఆయన సేవలు, సమయస్ఫూర్తి, క్రమశిక్షణ, దూరదృష్టి ఉండడం చేతనే ఈ అవార్డును పొందారని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా షబిర్ ను ప్రశంసిస్తూ, అభినందిస్తూ, శు భాకాంక్షలు తెలిపి హాఫీజ్ దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రధానాచార్యులు షబిర్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందడానికి గల ప్రధాన కారణం పాఠశాల వ్యవస్థాపకులు హాఫీజ్ ఆయన ప్రోత్సాహం, ప్రేరణ మరియు పాఠశాల మెలుకువలు అని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల మరొక దర్శకులు రఫిక్ మాట్లాడుతూ పాఠశాల ప్రధానాచార్యుల కీ ఈ అవార్డు రావడం ఎంతో గర్వంగాను,పాఠశాలకు గౌరవంగాను ఉందని విద్యార్థులు కూడా తమదైన శైలిలో చక్కటి చదువులతో ఇలాంటి అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానాచార్యులు అరుణాసింగ్ చౌహాన్, కిండర్ గార్టెన్ కో-ఆర్డినేటర్ నదియా మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని షబిర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# జల్ సంచయ్-జన్ భాగీదారీ జాతీయ అవార్డును సాధించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

## కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పటిల్ చేతుల మీదుగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అవార్డు స్వీకరణ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీటి సంరక్షణలో సాధించిన విశేషఫలితాలకు గానూ ప్రతిష్ఠాత్మక 'జల్ సంచయ్%-%జన్ భాగీదారీ' (జె ఎస్ బి) జాతీయ అవార్డును కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డీఆర్డీవో విద్యా చందన తో కలసి మంగళవారం న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో స్వీకరించారు.
జిల్లా వ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యం, శాఖల సమన్వయంతో 29,103 నీటి సంరక్షణ పనులు పూర్తి చేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయస్థాయి మూడో జోన్‌లో కేటగిరీ%-%3లో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించింది. ఈ విజయానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చిన ప్రజల భాగస్వామ్యం, గ్రామస్థాయి సంస్థల చురుకుదనం, శాఖల సమన్వయం కారణంగానే ఈ జాతీయ అవార్డు సాధ్యమైంది. జల్ సంచయ్%-%జన్ భాగీదారీ కార్యక్రమం కేవలం ప్రభుత్వ ప్రాజెక్ట్ కాకుండా, నీటి విలువపై ప్రజల్లో అవగాహన పెంచిన సామూహిక జల సంరక్షణ ఉద్యమంగా మారింది అని అన్నారు.
జిల్లాలో చేపట్టిన జల సంరక్షణ పనులు భూగర్భ జలాల పెంపు, చెరువులు%-%వాగుల పునరుద్ధరణ, వ్యవసాయ నీటి భద్రతను గణనీయంగా మెరుగుపరిచాయి అని పేర్కొన్నారు.
ముఖ్యంగా ఇంకుడు గుంతల త్రవ్వకాన్ని భారీ ఎత్తున చేపట్టడం ద్వారా వర్షపు నీరు వృథాగా కాకుండా భూగర్భ జలాలుగా మారేందుకు, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రోడ్ల పక్కన నీరు నిల్వ అయ్యే ప్రదేశాలు, గ్రామ స్థాయి సంస్థల వద్ద ఇంకుడు గుంతలను విస్తృతంగా ఏర్పాటు చేశాము అని తెలిపారు.
ఈ ఇంకుడు గుంతలు వర్షపు నీటిని నేలలోకి వెళ్లి, గ్రామాల్లో నీటి లభ్యతను పెంచడంలో, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి అని అభిప్రాయపడ్డారు.
శాఖలన్నీ సమన్వయంతో పనిచేయడం, గ్రామస్థాయి ప్రజల అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణం. భవిష్యత్తులో కూడా చెరువుల పునరుద్ధరణ, వాగుల అభివృద్ధి, వర్షపు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలను మరింత వేగవంతం చేస్తాము అని కలెక్టర్ అన్నారు. డీఆర్డీవో విద్యా చందన మాట్లాడుతూ గ్రామస్థాయిలో నీటి సంరక్షణపై విస్తృత అవగాహన, పనుల నాణ్యత, శాఖల సమన్వయం కలిసి జాతీయస్థాయి గుర్తింపుకు దోహదపడ్డాయి. ఈ విజయం మొత్తం జిల్లా బృందం కృషికి ప్రతీక అని తెలిపారు.

# కొండపై అన్నమయ్య ఇంటిని పున:నిర్మించాలి

## విజయ శంకర స్వామీజీ




తిరుపతి (ఎల్లో సింగం)

తిరుమల కొండపై కూల్చివేసిన అన్నమయ్య గృహాన్ని, విగ్రహాన్ని, హనుమంతుని విగ్రహాన్ని పునర్నిర్మించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర్ స్వామీజీ డిమాండ్ చేశారు. అన్నమయ్య పీఠం ఆధ్వర్యంలో పలువురు పీఠాధిపతులతో మంగళవారం సమావేశ నిర్వహించారు. స్థానిక యశోద నగర్ లోని వేమన విద్యాల కేంద్రం వద్ద జరిగిన సమావేశం అనంతరం, పీఠాధిపతులు భక్తులతో కలిసి, టీటీడీ పరిపాలన భవనం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం టిటిడి అధికారులకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయ శంకర్ స్వామీజీ మాట్లాడుతూ అన్నమయ్య కళాపీఠం ఆధ్వర్యంలో తిరుమల భక్తులు సమస్యలపై నవంబర్ 18 వ తేదీ నుండి 2026 మే రెండోవ తేదీ అన్నమయ్య జయంతి వరకు, దేశవ్యాప్తంగా శాంతియుధ్యాలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రచార కార్యక్రమం వల్ల నిర్వహిస్తూ భక్తుల సమస్యలు తెలుసుకుంటామని, ఈ కార్యక్రమంలో భక్తులు భాగ్యస్వామ్యం కావాలని సూచించారు. తిరుమల కొండపై కూల్చేసిన అన్నమయ్య గృహము, అన్నమయ్య విగ్రహము, హనుమంతుని విగ్రహాన్ని పున్నర్నిర్మించాలని కోరారు. టీటీడీ అనుబంధ ఉన్న క్షేత్రాలలో అఖండ హరినామ సంకీర్తన చేపట్టాలని, ఆధ్యాత్మిక గురువులకు, కళాకారులకు పదివేల రూపాయలు గౌరవ వేతనంతో పాటు, బస్సు, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని దేవాలయాలలో స్వామీజీలకు, మఠాధిపతులకు, పీఠాధిపతులకు, గురువులకు, ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించాలని, అన్ని దేవాలయాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. సాధువులకు సాధుభవనం, కళాకారులకు గురువులకు6 సాంస్కృత భవనం నిర్మించాలని, మాలధారణ గురువులకు ప్రత్యేక దర్శనంతో పాటు భవనం నిర్మించాలని ఈ సందర్భంగా టిటిడి ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా నిర్వహించే శాంతియుధ్యాల అనంతరం 2026 మే రెండోవ తేదీ తిరుపతి టీటీడీ పరిపాలన భవనం ఎదుట వేలాది మంది భక్తులతో కలిసి ధార్మిక సమ్మేళనం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండన్న పీఠం పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి, అన్నమయ్య కళాపీఠం గురు సాధన సమితి కార్యదర్శి మల్లిక వల్లభన్, అన్నమయ్య కళాపేఠం కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు రామప్ప స్వామి, ప్రధాన కార్యదర్శి శ్యామప్ప స్వామి, సాధు పరిషత్ జాతీయ అధ్యక్షులు భాగ్యేశ్వర స్వామి, అన్నమయ్య కళాక్షేత్రం రాష్ట్ర అధ్యక్షులు దయానంద స్వామి, ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటేష్, సానా సూకరాజు, బ్రహ్మచారి మాల్యానంద స్వామి, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మొదలి యార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణికి ఘన సన్మానం



కుప్పం, నవంబర్ 18/ ఎలో సింగం :

రాష్ట్ర మొదలి యార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణిని స్థానిక నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాంబశివం, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, 7వ క్లస్టర్ ఇంచార్జ్ హైదర్ వలీ, నడుమూరు జె కె సంతోష్, హైదర్, విభూషణ్, వేడి, మనోహర్, నాగరాజు, సుబ్రమణి, కృష్ణమూర్తి, బీరప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు చెక్కునత్తం మణి సామాజిక వర్గాల పురోగతికి విశేషంగా కృషి చేస్తూ ప్రజల్లో నమ్మకం సంపాదించారని అభినందించారు. ప్రజల అంచనాలను నెరవేర్చేలా మరింత సేవలు చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో సైతం పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసినట్టు తెలిపారు.ప్రజల అంచనాలను నెరవేర్చేలా మరింత సేవలు చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో సైతం పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసినట్టు తెలిపారు. ఆయన శ్రమను గుర్తించడం పార్టీ అధిష్టానం అతనికి సముచిత స్థానాన్ని కల్పించడం ఆనందంగా ఉందన్నారు. అతను భవిష్యత్తులో మరిన్ని పదవులను చేపట్టి, ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

# రెవెన్యూ సమస్యలపై పరిష్కార వేదిక నిర్వహించిన

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

- **గత వైసిపి పాలనలో నాయకులు, కార్యకర్తలు రెవెన్యూలో అవకతవకలు అధికంగా చేశారు**
- **ఎర్రావారిపాలెం మండలం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు.**
- **కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని , ఆర్డీవో రామ్మోహన్ .**
- **రెవెన్యూ సమస్యల పరిష్కార వేదికను ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు.**



చంద్రగిరి (ఎల్లో సింగం)

ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై రెవెన్యూ అధికారులను ఉంచి అర్జీదారులకు న్యాయం చేయాలన్న ఎమ్మెల్యే ఉద్దేశం బాగుంది తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ .రెవిన్యూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విధిగా ప్రతి రెవెన్యూ ఉద్యోగి హాజరు అవ్వాల్సిందే : ఎమ్మెల్యే .రెవెన్యూ సమస్యతో వచ్చిన ప్రతి అర్జీదారుడికి అధికారులు రసీదులు ఇచ్చి వారికి తగిన న్యాయం జరిగేలా చూడాలి
రెవెన్యూ సమస్యతో వచ్చిన ప్రతి అర్జీదారుడికి అధికారులు రసీదులు ఇచ్చి
వారికి తగిన న్యాయం జరిగేలా చూడాలి
ఎమ్మెల్యే పులివర్తి నాని.
తక్షణం సమస్య పరిష్కారం కాకపోతే ఎందుకు సమస్య పరిష్కారం కాలేదో అర్జీదారునికి వివరించాలి.
మండలంలోని చిన్నచిన్న రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపారు.మరికొన్ని న్యాయ న్యాయాలను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపండి అని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే .కోర్టు ద్వారా పరిష్కారమయ్యే సమస్యలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలిపిన ఆర్డీఓ రామ్మోహన్ .ఉదయం నుండి సాయంత్రం వరకు తహసీల్దార్ కార్యాలయంలో ఉండి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను సవివరంగా విన్న ఎమ్మెల్యే .మండలంలో రెవెన్యూ సమస్యలపై సుమారు 250 అర్జీలు వచ్చాయని వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని తెలిపిన ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో మండల స్థాయి రెవెన్యూ అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన ఆహారంతో ఆరోగ్యకరమైన జీవనం సాధ్యం

- ●రైతులు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలి..
- ●గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కృషి
- ●కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





ఆత్రేయపురం (ఎల్లో సింగం)

ఆరోగ్యకరమైన ఆహారంతోనే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆత్రేయపురం మండలం అంకంపాలెంలో గ్రామ వికాస్ ఆంధ్రప్రదేశ్, వ్యవసాయ శాఖ, ప్రకృతి రైతు కుదప కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సదస్సులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం,స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికెట్ కార్పొరేషన్ చైర్మన్ శావల దేవదత్తు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు,సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహరావు ,నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటి వైస్ చైర్మన్ ఆళ్ల గోపాల్ కృష్ణ తదితరులతో కల్సి పాల్గొన్నారు. ముందుగా రైతులు ఏర్పాటు చేసిన గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను, ఉత్పత్తులను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి గో ఆధారిత వ్యవసాయం గురించి అడిగి తెలుసుకున్నారు. గో ఆధారిత ఉత్పత్తులతోనే పంటలు పండిస్తున్నామని వారు ఎమ్మెల్యేకు తెలిపారు. రాబడి ఎలా ఉందని ఎమ్మెల్యే వారిని అడుగగా రాబడి బాగుందని తెలియజేశారు. అనంతరం జరిగిన సదస్సులో మాట్లాడుతూ రైతులందరికీ ఉపయోగపడే కార్యక్రమంగా, ప్రజలందరి ఆరోగ్యం కాపాడే కార్యక్రమంగా ఈ సదస్సును ఆయన అభివర్ణించారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మనం తినే ఆహారం మంచిదై ఉండాలని వ్యాఖ్యానించారు. మంచి ఆహారం అందించడం అనేది రైతుల చేతుల్లోనే ఉందన్నారు.ప్రస్తుతం దేశంలో ఆహార ధాన్యాల కొరత లేదని, ఎగుమతి చేసే స్థాయిలో ఉన్నామని, అయితే రసాయన ఎరువులు అధికంగా వినియోగించిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని అన్నారు. మరీ ముఖ్యంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వల్ల క్యాన్సర్ ముప్పు పెరిగిపోతుందని అన్నారు. ఇప్పుడు మనం మంచి ఆహారం ఉత్పత్తికి ఉద్యమకార్యచరణ చేపట్టాల్సి ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించి తద్వారా పండించిన ఆహార ఉత్పత్తులనే ఆహారంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించాలన్నారు. గతంలో నూతన వంగడాలు, పురుగుమందుల గురించి, తక్కువ ఖర్చుతో దిగుబడులు అధికంగా రావడం గురించి చర్చ జరిగేదని, అయితే ఇప్పుడు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయాల్సిన అవసరం వచ్చిందని అందుకు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారులను తయారుచేయడమే మార్గమన్నారు. ఈ సదస్సు అందుకు దోహదం కావాలన్నారు. కుదప కృష్ణమూర్తి ఎప్పుడో ఈ అంశంపై నడుం బిగించారని, ఎన్నో ఏళ్లుగా ఈ అంశంపై కృషిచేస్తున్నారని, తమకు గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులు సైతం తెచ్చి ఇచ్చేవారని అభినందించారు. ప్రస్తుతం గో ఆధారిత వ్యవసాయం అనే అంశంపై దేశవ్యాప్తంగా చర్చ నడుస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేంద్రీయ వ్యవసాయానికి విస్తృతంగా ప్రోత్సాహం అందించే ఆలోచనలు చేస్తున్నారన్నారు. ఇందుకు ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికెట్ కార్పొరేషన్ చైర్మన్ ను సైతం ఏర్పాటు చేశారని తెలిపారు. వారు కూడా తిరువూరు నుంచి ఈ సభకు వచ్చారని అన్నారు.మన ప్రాంతంలో వరి,అరటి,కొబ్బరి పంటల సాగు మీదే రైతులు ఆధారపడుతున్నారని అన్నారు. ప్రకృతి విపత్తులు వల్ల అరటి, వరి రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే కొందరు రైతులు కోకో, పామాయిల్ సాగుపై దృష్టి పెట్టారని వ్యాఖ్యానించారు. ఉద్యాన పంటలు సైతం సాగు చేస్తున్నారన్నారు. ఏ పంట పండించినా గో ఆధారిత గో మూత్రం, ఆవుపేడ తదితర వ్యర్థాలతో ప్రకృతి సేద్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక పక్క సేంద్రీయ వ్యవసాయం, మరో పక్క దేశవాళీ గో సంపదలను పెంపొందించుకుని, సేంద్రీయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకుంటే మంచి ఆదాయం, ఆరోగ్యం రెండూ లభిస్తాయని అన్నారు. ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఇటువంటి సదస్సులు నాలుగు మండలాల్లో నిర్వహించాలన్నారు. కుదప కృష్ణమూర్తి చైర్మన్ గా నియోజకవర్గ స్థాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేసి నాలుగు మండలాలకు కమిటీలు వేసి రైతుల్లో అవగాహన పెంచి, గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రావులపాలెం, కొత్తపేటల్లో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించే రిటైల్ దుకాణాలు తెరవడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ సలహాదారులు బొప్పన సీతారామదాసు, ఏపీసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కొత్తపల్లి శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బొర్రా తాతారావు, కాకినాడ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జె ఎలియాజరు, కృశివల కోకోనట్ ఫార్మ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో అడ్డాల గోపాలకృష్ణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

- ◆మొదటి మూడు రోజులకు ఆన్ లైన్ లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు జారీ
- ◆చివరి ఏడు రోజులు వైకుంఠం-2 ద్వారా వైకుంఠ ద్వారా దర్శనాలు
- ◆టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు

తిరుమల (ఎల్లో సింగం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే ప్రాధన్యతనిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. వైకుంఠ ద్వార దర్శన విధి విధానలపై మంగళవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ చైర్మన్ అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది.

**సమావేశంలో ముఖ్యాంశాలుః**

- డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం.
- ఈ పది రోజులకు గాను 182 గంటల దర్శన సమయంలో దాదాపు 164 గంటల దర్శనం సామాన్య భక్తులకు కేటాయింపు.
- సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగా మొదటి మూడు రోజులు శ్రీవాణి దర్శనాలను, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు.
- జనవరి 2వ తేది నుండి 8వ తేది వరకు %శీఅశ్రీఱఅవ% ద్వారా రోజువారీ 15వేల (రూ.300)ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు, 1000 శ్రీవాణి టికెట్లను %తీవస్త్రబశ్రీఖతీ% పద్ధతిలో కేటాయింపు.
- ఈ పది రోజుల పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు. ప్రివిలేజ్ దర్శనాలు రద్దు.
- స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.
- మొదటి మూడు రోజులకు అన్ని టోకెన్లు కేవలం ఆన్ లైన్ ఈ-డిప్ ద్వారానే కేటాయింపు.
- రిజిస్ట్రేషన్లలో పారదర్శకత పాటించేందుకు మొదటి మూడు రోజులకుగాను భక్తులు టీటీడీ వెబ్ సైట్, మొబైల్ యాప్, వాట్సాప్ ద్వారా ఈ-డిప్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిజిస్ట్రేషన్ కు అవకాశం.
- నవంబర్ 27 నుండి 1వ తేది వరకు భక్తులు టోకెన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
- డిసెంబర్ 2వ తేదిన డిప్ లో ఎంపికైన వారికి దర్శన సమాచారాన్ని పంపడం జరుగుతుంది.
- జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు చొప్పున స్థానికులు %ఖీఱతీర్ ×అ ఖీఱతీర్ ూబ% పద్ధతిలో బుక్ చేసుకునేందుకు అవకాశం.



**సమావేశంలోని ఇతర ముఖ్యాంశాలు**

- భక్తుల మనోభావాలను దృష్టిలో వుంచుకుని పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేసిబాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదించేందుకు బోర్డు నిర్ణయం. ఈ కేసులో ఎంతటి వారున్నా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని తీర్మానం.
- ఈనెల 27వ తేదిన అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రెండో ప్రాకారం నిర్మాణానికి భూమిపూజలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారు.

# ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను పరిశీలించిన అధికారులు

## మౌలిక వసతులు కల్పించాలన్న ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల ( ఎల్లో సింగం ప్రతినిధి )

నంద్యాల... స్థానిక రాజకీయాలు మరియు విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సాధించే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఎన్ఎండి ఫయాజ్ ఈనెల 14వ తేదీన నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు అనంతరం అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయురాలతో అక్కడ ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి చేరవేయగా ఈరోజు 18 వ తేదీ నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , ఎంఈ గుర్రప్ప వారి ఆధ్వర్యంలోని బృందం ఈరోజు పాఠశాలను సందర్శించడం జరిగింది అనంతరం అక్కడ నెలకొన్న సమస్యలను అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించి వాటిని త్వరితగతిన పై అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కామిని మల్లికార్జున , గోవింద నాయుడు తదితరులు పాల్గొన్నారు



# వెంగళరాయసాగర్ లో చేప పిల్లలను విడిచి పెట్టిన మంత్రి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో గల మక్కువ మండలం వెంగళరాయసాగర్ రిజ ర్వాయర్‌లో చేప పిల్లలను మంగళవారం గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విడిచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లా డుతూ మత్స్యకార కుటుంబాల జీవనోపా ధి, ఆర్థికాభివృద్ధి కోసం ప్రాజెక్టులో 4 లక్షల చేప పిల్లల విడుదల చేస్తున్నామని తెలిపా రు.సాలూరులో గత ఏడాది 34 లక్షల చేప పిల్లలను విడుదల చేసి, మత్స్యకార కుటుం బాలకు ఉపాధి కల్పించామని మంత్రి సం ధ్యారాణి చెప్పారు. మోటారు సైకిళ్లు, మోపె డ్, చేపలు నిల్వలకు ఐస్ బాక్స్, వలలు వంటివి సబ్సిడీ పై ఇచ్చి, కూటమి ప్రభు త్వం వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో చేపలు లేవు, సబ్సిడీతో పరికరాలు లేవని మత్స్యకారులు మంత్రి వద్ద వాపోయారు.వెంగళరాయసాగర్ ప్రాజె క్ట్ ను పర్యాటక కేంద్రగా తీర్చిదిద్దామని మంత్రి సంధ్యారాణి అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధికారులు, టీడీపీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం

## ఐటీడీఏ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
ఉమ్మడి ఖమ్మం ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర క్రీడా పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలసి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గిరిజన పిల్లలు ఎంతో ప్రతిభావంతులన్నారు పట్టుదల ఉంటే ఏ రంగంలో అయినా ముందుకు వెళ్లగలరన్నారు ఈ క్రీడా పోటీలు మీరు మీ ప్రతిభను చూపించి మంచి అవకాశాలు కల్పించుకోవాలన్నారు అలాగే గిరిజన ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తోందని పాఠశాలలలో మౌలిక సదుపాయాలు క్రీడా సామగ్రి శిక్షణ వంటి విషయాలపై మరింత దృష్టి పెట్టనున్నామని ఎమ్మెల్యే తెలిపారు అంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్,అచ్చరి, ఆటలో పాల్గొన్నరు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహూల్ ,భద్రాచలం ఎమ్మెల్యే.డాక్టర్ తెలం వెంకట్రావు ,క్రీడా అధికారులు,పాఠశాల అధ్యాపకులు ఐటీడీఏ అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు%ొ..

# లైఫ్ సర్టిఫికెట్ల కేంద్రమును ప్రారంభించిన- భద్రాచలం ఎస్ టి ఓ సుభద్ర





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్లో సింగం
భద్రాచలం టౌన్.రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు 19 26వ సంవత్సరం కు సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్లు 1925 నవంబరు నుండి 1926 ఫిబ్రవరి వరకు తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఇవ్వవలసి ఉన్నది. మన భద్రాచలం ఎస్ టి ఓ పరిధిలోని వారు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లు ఆన్లైన్ ద్వారా ఇచ్చుటకు గాను మన కార్యాలయంలో ఈ శిబిరాన్ని ప్రారంభించాము . మనం నవంబర్ నుండే ఫిబ్రవరి వరకు ప్రతి సంవత్సరం లైఫ్ సర్టిఫికెట్లు ఇస్తున్నప్పటికీ ఇంకను లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వవలసిన సమయం గడిచినను ఇవ్వని వారి సంఖ్య అధికంగా ఉండి వారి పెన్షన్లు ఆఖరి నెలలో తీసుకునే పరిస్థితి లేదు. కావున మనం 20 25 నవంబర్ నుండి ఇచ్చినట్లయితే కాలయాపన లేకుండా పెన్షన్లను తీసుకో గలుగుతాము. కావున లైఫ్ సర్టిఫికెట్లు ఆన్లైన్ ద్వారా చేయించుకునే మన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు అందరూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో కేంద్రాన్ని పెట్టాము కావున ఈ కేంద్రానికి వచ్చు నప్పుడు ఆధార కార్డు, పి. పి.ఓ. ఐ డి నెంబర్. మన పెన్షన్ బ్యాంకు నుండి పడినట్లుగా మెసేజి వచ్చే మన ఫోను( సెల్ ఫోన్) కేంద్రమునకు వచ్చు నప్పుడు తప్పనిసరిగా తీసుకురావలసిందిగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో కోరారు.
ఈ శిబిరం ప్రారంభంలో సంఘం ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, టి, శివప్రసాద్, మాదిరెడ్డి రామ్మోహనరావు. బి రాజు. దుర్గాప్రసాద్ నాళం సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు

**-ఎస్. టి.ఓ. సుభద్ర కు ఘన సన్మానం.**

కేంద్రం ప్రారంభానికి ముందు ఎస్. టి. ఓ.శ్రీమతి సుభద్ర కు. విశ్రాంత ఉద్యోగులు. విశ్రాంత ఉద్యోగ మహిళలు ఆర్ హేమలత, ఈ. మణి. అన్నపూర్ణాదేవి. అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు కె ఎస్ ఎల్ వి ప్రసాద్.డి కృష్ణమూర్తి. ఎస్ రాజబాబు. టి శివప్రసాద్ డి తిరుమలరావు. యాటకాని సత్యనారాయణ. మాదిరెడ్డి రామ్మోహనరావు.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రేపు సత్యసాయి, కడప జిల్లాలకు సీఎం చంద్రబాబు

అమరావతి, ఎల్లో సింగం
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా ఇవాళ సాయంత్రం పుట్టపర్తికి చేరుకోనున్న సీఎం ఈ రాత్రికి అక్కడే బస చేయనున్నారు. రేపు ఉదయం 9.25 నిముషాలకు పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి ప్రధాని మోదీతో కలిసి శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. 10 గంటలకు సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ శ్రీసత్యసాయి మహా సమాధిని ఇరువురు నేతలు దర్శించుకోనున్నారు. అనంతరం శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే శతజయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు అవుతారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం 1.15 గంటలకు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రికి సీఎం చేరుకోనున్నారు. స్థానికంగా గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శించి అనంతరం రైతులతో సీఎం ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు.

## కమలాపురం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల నిర్వహణపై ఆగ్రహించిన ఎమ్మెల్యే జారె



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
ములకలపల్లి మండలం కమలాపురం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ నిర్వాహణపై అసహనం వ్యక్తం చేశారు,విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.విద్యార్థుల రిజిస్టర్ లో అవకతవకలను గుర్తించి పద్దతి మార్చుకోవాలని ఇదే చివరి అవకాశమని హెచ్చరించారుఅలాగే మెనూ ప్రకారం భోజనం అందించాలని నాసిరకం కూరగాయలు సరుకులు వాడితే తమరిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు, పాఠశాల పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలను నీరుగార్చవద్దని యాజమాన్యాని హెచ్చరించారు%ొ

# 104 వాహనాలన్నీ పనిచేస్తున్నాయి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
జిల్లాలో గల 104 వాహనాలన్నీ బాగానే ఉన్నాయని, అవన్నీ పనిచేస్తూ సేవలు అందిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు తెలిపారు. ఈ నెల 18వ తేదీన ఒక దినపత్రికలో ప్రచురితమైన మోరాయిస్తున్న 104 వాహనాలు వార్తకు స్పందిస్తూ అందులో వాస్తవం లేదన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 104 వాహనాలు 29 ఉన్నాయని, అవి ఎటువంటి ఆటంకము లేకుండా పనిచేస్తున్నట్లు చెప్పారు. వీటితో పాటు సీతానగరం, పెదంకలాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల రెండు 104 వాహనాలు కూడా పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లా కేంద్రంలో అదనంగా మరో రెండు 104 వాహనాలు ఉన్నాయని, ఇవన్నీ పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు.

# అన్నపరెడ్డిపల్లి మండలంలో జారే పర్యటన

## వివిధ గ్రామంలో నిర్వహించిన ఉచిత చేపల పంపిణీ కార్యక్రమం

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
అశ్వరావుపేట నియోజకవర్గం.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేపల పంపిణీ కార్యక్రమం అద్భుత ఫలితాలను సాధిస్తున్నదని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలోని చెరువులో మత్స్య సంపద పెద్ద ఎత్తున అభివృద్ధి చెందిందని తెలిపారు. అనంతరం మండలంలోని బీసీ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో. ఎమ్మెల్యే. జారె ఆదినారాయణ గారు అదనపు తరగతి గదులను ప్రారంభించారు.అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ, మంచిగా చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో వివరించారు. వెంకటేశ్వరస్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం నూతన టాయిలెట్లను (మరుగుదొడ్లను) నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అనంతపురం అర్బన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం

- ●మీకు ఏ కష్టం వచ్చినా ముందుంటాను, ఎంతవరకైనా నడుస్తాను
- ●కార్యకర్తలు, నాయకులే నాకు ముఖ్యం.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
- ●కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి, కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్
- ●నాకోసం పని చేయకపోయినా అంతా నా వారే.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- ●మరోసారి ఈ దుర్మార్గులకు అవకాశం ఇవ్వొద్దు..కోవెలమూడి రవీంద్ర
- ●చిన్న చిన్న సమస్యలతో పార్టీకి చెడ్డ పేరు తీసుకురావద్దు.. వెంకటశివుడు యాదవ్
- ●వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిద్దాం..సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**అనంతపురం ఎల్లో సింగం ప్రతినిధి :-**

తెలుగుదేశం పార్టీకి నాయకుల కంటే కార్యకర్తలే ముఖ్యమని.. వారికి ఏ కష్టం వచ్చినా నేను ముందు ఉంటానని.. ఎంత దూరమైనా వస్తానని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగర శివారులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన నూతన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, పలు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా టిడిపి జెండాకు వందనం చేసి..పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నూతన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. 12 మంది క్లస్టర్లు, 12 మంది కో, 56 మంది యూనిట్ ఇంచార్జులు, 56 మంది కోయూనిట్ ఇంచార్జులు, 277 మంది బూత్ కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గపాటి మాట్లాడుతూ నూతన కమిటీల్లో ప్రమాణ స్వీకారం చేసిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని కారణాలవలన అందరికీ అవకాశాలు రాకపోయి ఉండొచ్చని.. భవిష్యత్తులో వారికి న్యాయం చేసే బాధ్యత నాది అన్నారు. నాకు ఇక్కడ టికెట్ వచ్చినప్పుడు స్వపక్షంలో కొంతమంది వ్యతిరేకించారని, వైసిపి వారు ఏకంగా టపాసులు కాల్చి తమ విజయం ఖరారైందని ఆనందపడ్డారన్నారు. అయితే ఆరోజు నన్ను మీరే ముందుండి నడిపించారన్నారు. ప్రజలు ఇక్కడ నన్ను చూసి ఓట్లు వేయలేదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ కూటమిని చూసి ఓట్లు వేశారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చంద్రబాబు అరెస్టు, నారా లోకేష్ ని ఇబ్బంది పెట్టడం వంటి అనేక సంఘటనలు మనం చూసామన్నారు. చాలామంది కేసులు ఎదుర్కొని జైలకు కూడా వెళ్లారన్నారు. అలాంటి కష్ట సమయంలో పనిచేసిన ఏ ఒక్కరిని నేను మరువలేదన్నారు. కొందరి మాటలు విని నా విజయం కోసం పని చేయకపోయినా.. వారు మన పార్టీ వారేనని.. వారికి ఏ అవసరం ఉన్న తనని ఎప్పుడైనా సంప్రదించవచ్చన్నారు. పార్టీకి ఏ కష్టం వచ్చినా తన భుజస్కందాల మీద వేసుకొని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందుకు నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు నమోదు చేయించారన్నారు. కేవలం 100 రూపాయలు కడితే ఐదు లక్షల ప్రమాద బీమా కూడా కల్పించాలన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో కేవలం 23 వేలు మాత్రమే సభ్యత్వాలు ఉండేవని, కానీ ఇప్పుడు 78వేల వరకు సభ్యత్వాన్ని తీసుకెళ్లారన్నారు. తాను కొత్తగా ఎమ్మెల్యే అయ్యానని.. చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉండొచ్చని, కొంత అవగాహన లోపంతో కూడా కొందరు ఇబ్బంది పడి ఉండవచ్చన్నారు. కానీ వీటన్నింటిని ఎవరు మనసులో పెట్టుకోవద్దన్నారు. నాకు ఎవరైనా సరే చిన్న పెద్ద తేడా లేకుండా సూచనలు చేయవచ్చని.. దానిని స్వీకరిస్తానన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా ఒక చిన్న ఫోన్ కాల్ చేస్తే చాలు అన్నారు. కొంత బిజీగా ఉన్న సమయంలో ఫోన్ ఎత్తకపోయినా.. ఆ తర్వాత మీ సమస్య తెలుసుకుంటానన్నారు. ఇవాళ మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం వచ్చిన సమయంలో పార్టీకి నాయకులు ముఖ్యం కాదని కార్యకర్తలే ముఖ్యమని స్పష్టంగా చెప్పారన్నారు. అందుకనుగుణంగానే కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానన్నారు. వారి కోసం ఎంత దూరమైన




వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని.. పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.



గుంటూరు మేయర్, ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అయితే దీనిని చెడగొట్టేందుకు జగన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జగన్ రెడ్డి తాత దగ్గర నుంచి అంతా నేరమయమేనన్నారు. పార్టీ కోసం నూతన కమిటీ సభ్యులే కాకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. అనంతపురం మేయర్ పీఠంపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలన్నారు. 2029 ఎన్నికల్లో మరోసారి 14 స్థానాల్లో గెలిచి మన పార్టీ సత్తా చూపించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పడిన కష్టాలు చాలా మంది మర్చిపోతున్నారన్నారు. ఇప్పుడు చిన్న చిన్న సమస్యలకే చాలామంది అలిగి ఇళ్లలో కూర్చుంటున్నారన్నారు. మరికొందరు సోషల్ మీడియా వేదికగా పార్టీ గురించి మాట్లాడటం ఎవరికి నష్టమో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. ఇది వ్యక్తిగతంగా వారికి నష్టం కల్గిస్తే.. పార్టీపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని.. ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తులో న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలో పదవులు శాశ్వతం కాదని.. మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. 2029 ఎన్నికల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి పార్టీని గెలిపిద్దామని పిలుపునిచ్చారు. కర్నూలు అర్బన్ అథారిటీ ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ శ్రమ కారణంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని.. రేపు మీరు కష్టపడితేనే మళ్లీ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇలా దిగ్విజయంగా గెలిచిందంటే ఇందులో ప్రతి ఒక్కరు కష్టం ఉందన్నారు. మీకు ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని, అక్కడ పరిష్కారం కాకపోతే జిల్లా అధ్యక్షుడు లేదా నారా లోకేష్ వద్దకు కూడా వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఎవరూ పార్టీ విషయంలో వ్యతిరేకంగా ప్రచారం చేసుకోవద్దని సూచించారు. ఇప్పటివరకు మనం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 4పంచాయతీలు, 50 డివిజన్లలో తెలుగుదేశం పార్టీ గెలిచే విధంగా పని చేయాలని సూచించారు.

# రాష్ట్రానికి వెల్లువలా పెట్టుబడులు

## ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :-**




రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే లక్ష్యంగా విశాఖలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్ - 2025 విజయవంతమైందని సీఎం చంద్రబాబు నాయుడు అంటే ఒక అభివృద్ధి మంత్రమని ఆయన మీద నమ్మకంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. మంగళవారం బొబ్బిలి పట్టణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే బేబినాయన విలేకరు లతో మాట్లాడుతూ సమ్మిట్ విజయవంతం చేయడంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకే ష్ కృషి ఎనలేనిదనిఅన్నారు. సమ్మిట్ లో 613 ఒప్పందాల ద్వారా సుమారు రూ. 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాబోతు న్నాయని, తద్వారా ఏర్పాటుచేసిన పరిశ్ర మల ద్వారా సుమారు 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నా రు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆ పార్టీ నేతల వేధింపులు తట్టుకోలేక, ముడుపులు చెల్లించలేక అనేక కంపెనీలు రాష్ట్రం వదిలి వెళ్లాయని విమర్శించారు. ఇప్పుడు కేంద్ర ప్ర భుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ఉన్నత స్థా యికి తీసుకువెళ్లి,యువతకు బంగారు భవి ష్యత్తు కల్పించి,ప్రతి ఇంటి నుంచి ఒక పారి శ్రామికవేత్తను తయారు చెయ్యాలని ప్రణా ళికతో పని చేస్తున్నారని ఎమ్మెల్యే బేబినా యన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భా స్కరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు,బొబ్బిలి ని యోజకవర్గం జనసేన ఇన్ ఛార్జ్ గిరడ అప్ప లస్వామి,పీఏసీఎస్ చైర్మన్ బేతనపల్లి శ్రీరా మ్మూర్తి , బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షు డు వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

# పలు కేసుల్లో పట్టుబడిన అక్రమద్యాన్ని పారబోసిన పోలీసు అధికారులు

**రాజాం వంగర గాల్లో సింగం**



వంగర మండల పోలీస్ స్టేషన్లో పరిధిలో 2024-25 సంవత్సరములో పలు కేసులలో పట్టుబడిన మద్యం సీసాలను పోలీస్ అధికారులు ధ్వంసం చేశారు. మంగళవారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిఎస్పి శ్రీరంగం దొర ఆధ్వర్యంలో సుమారు 37 కేసుల్లో పట్టుబడిన నాటు సారా,మద్యాన్ని బయటకు పారబోశారు. అక్రమ మద్యం అమ్మకాలు జరిపిన,నాటు సారా తయారీ అమ్మకాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్సై మహేశ్వరరావు, వంగర ఎస్సై షేక్ శంకర్, సిబ్బంది ఉన్నారు.

# ఇది ముమ్మాటికీ బూటకువు ఎన్ కౌంటరే

●ఏక పక్షంగా కాల్చి చంపారు.
●కేంద్రం నరహత్యలకు పాల్పడుతోంది.
●ఈ ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరపాలి.
●సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : మావోయిస్టు కేంద్రమిటీ సభ్యుడు మాడవి హిడ్మాతో పాటు మరో ఐదుగురిది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరుతో నరహత్యలకు పాల్పడుతోందని ఆవేదనవ్యక్తం చేశారు. అసలు ఎన్ కౌంటర్ అంటే ఇరు పక్షాలు ఎదురెదురుగా కాల్చుకునేది అని,కానీ ప్రస్తుతం హిడ్మా ఎన్ కౌంటర్ చూస్తుంటే వారిని పట్టుకుని తెచ్చి కాల్చి చంపినట్లుగా ఉందన, దానికి కట్టుకథ అల్లి ఎన్ కౌంటర్ అనే అందమైన పేరు పెడుతున్నారని మండిపడ్డారు. శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ పంతం పట్టి మరీ కాల్చి చంపుతున్నారని, శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం , 2026 మార్చి నెలాఖరు నాటికి మావోయిజాన్ని లేకుండా చేస్తామని చెప్పిన మోడిషాలు వారి చెప్పిన మాటకు సార్థకత చేకూరేలా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్ కౌంటర్ పాటు ఇప్పటి వరకు చోటు చేసుకున్న వలుఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించి న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా చేయాలనిడిమాండ్ చేశారు. బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించడం సరైంది కాదని, ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే మంచిదే కాదనీ, ఏకపక్షంగా వ్యవహరిస్తూ కనీస అవకాశం ఇవ్వకుండా చేయడం మంచివద్దతి కాదన్నారు. దేశంలో బిజేపి అరాచక పాలన సాగిస్తోంది, గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మొట్టికాయ వేశారని, బిహార్ ఎన్నికల్లో ఓట్ల గల్లంతుకు పాల్పడటంతో పాటు అయినవారి ఓట్లను కలుపుకుని విజయ సాధించినట్లుచెప్పుకుంటున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, ఇది జంగిల్ రాజ్ పరిపాలనలాఉందని యద్దేవా చేశారు. ఇప్పటికైనా బూటకపు ఎన్ కౌంటర్లు, మత గర్షణలకు, మతాలు, కులాల పేరుతో విభజనలకు స్వస్తి వలికి దేశంలోశాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జి వీరస్వామి, చంద్ర నరేంద్ర, వంట్టికొండ మల్లికార్జునరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వంగా వెంకట్, రత్నకుమారి, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి రైతు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

## ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్ర యించాలని ఎమ్మెల్యే బేబినాయన అన్నా రు.బొబ్బిలి పట్టణంలో ఉన్న పీఏసీఎస్ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగో లు కేంద్రాన్ని ఎమ్మెల్యే బేబినాయన మంగ ళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ రైతు లు తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా లలో మాత్రమే విక్రయించాలని కోరారు. గత ప్రభుత్వ హాయాంలో రైతులు సకాలంలో డబ్బులు అందక ఎన్నో కష్టాలు పడ్డారని, పందులు, పందికొక్కులు బారిన పడకుండా ధాన్యాన్ని కాపాడుకునే పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత,ధా న్యం మిల్లులకు వెళ్ళేలోపే రైతుల ఖాతాలో డబ్బులు వేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.గత ఏడాది కంటే, ఈ సంవత్సరం రైతులకు ప్రోత్సాహకం ఎ క్కువ ఉంటుందని,సమర్థవంతమైన నా యకుడు సీఎం నారా చంద్రబాబు నాయు డు ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతిబాటలో నడుస్తుందని అన్నారు.అలాగే, మళ్లీ ఈ నెలలో మరొక తుఫాను వచ్చే సూచనలు ఉన్నందున రైతులంతా అప్రమత్తంగా ఉం డి, తమ పంటకు సంబంధించిన కోతలను పూర్తిచేసుకోవాలని,అదేవిధంగా బడిపలను దృఢంగా వేసుకోవాలని రైతులకు ఎమ్మెల్యే బేబినాయన సూచించారు.ఈ



కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, రాష్ట్ర గ్రంథాలయ సం స్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గిరడ అప్ప లస్వామి గారు, పీఏసీఎస్ చైర్మన్ బేతనప ల్లి శ్రీరామ్మూర్తి , తహశీల్దార్ ఎం.శ్రీను, బొబ్బి లి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, బాడంగి మండల టీడీపీ అధ్యక్షులు తెంటు రవి,బీజేపీ జిల్లా కార్యద ర్శి ముగడ అనిల్, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతు లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు..,

# మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలు



కుప్పం నవంబర్18(ఎల్లోసింగం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కుప్పం నియోజకవర్గ పరిధిలోని 124 మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్గ్రేడ్ చేశారు. గతంలో ?7,000 వస్తున్న జీతాన్ని పదోన్నతి కల్పించి ?11,500 వచ్చేలా చేశారు. తల్లిదండ్రుల స్థానంలో నిలిచి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు అన్నీ తామై సేవలందిస్తున్న ప్రతి అంగన్వాడి తల్లులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. మంగళవారం కడ కార్యాలయంలో మినీ అంగన్వాడి కేంద్రాల నుండి మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అంగన్వాడి టీచర్లతో కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# శ్రీ హజరత్ ఖాదర్ వల్లీ సాహెబ్ 469వ ఉరుసుకు పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్‌కు ఆహ్వానం

నందలూరు నవంబర్ 18, (ఎల్లో సింగం ప్రతినిధి)

టంగుటూరు గ్రామంలో ప్రతి సంవత్సరం సంప్రదాయంగా నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ హజరత్ ఖాదర్ వల్లీ సాహెబ్ వారి 469వ ఉరుసు షరీఫ్ 31-11-2025 గంధము 01-12-2025. ఉరుసు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ధార్మిక వాతావరణంలో జరుగుతున్నాయి.ఈ సందర్భంగా టంగుటూరు ముస్లిం కమిటీ పెద్దలు, అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ సాయి లోకేష్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో ముస్లిం కమిటీ పెద్దలు వక్ఫ్ బోర్డ్ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, షేక్. షావలి,కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ నిజాముద్దీన్,మంచా మురహరి,కమిటీ సెక్రటరీ షేక్ ఖాదర్ బాషా,షేక్ పూల బాషా, నవీన్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ఉరుసు షరీఫ్ కార్యక్రమం అన్నివర్గాల ప్రజలు పాల్గొనగల సామరస్య, శాంతి,



సౌహార్దత సందేశాన్ని తీసుకెళ్తుందని తెలిపారు.అదేవిధంగా,ఉరుసు మహోత్సవం సందర్భంగా వివిధ ప్రార్థనా కార్యక్రమాలు,ఝండా ఉంచడం,ప్రత్యేక ప్రార్థనలు జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



తిరుపతి (ఎల్లో సింగం)

నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ సభ్యురాలుగా ఆర్ మహేశ్వరి తిరుపతి రూరల్ మండలం మహిళా అధ్యక్షురాలు తెలుగు దేశం పార్టీ కార్యాలయం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి, సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక మంగళం గ్రామపంచాయతీ,మహిళా కార్యకర్తలు , వాణి ,ధనలక్ష్మి, అనసూయ సుబ్బమ్మ ఎన్ఎస్ లక్ష్మి ,అమరావతి, అమ్ములు , కలవడం జరిగింది.

# యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన 29వ వార్డు టిడిపి నాయకులు

నంద్యాల ( ఎల్లో సింగం ప్రతినిధి )

నంద్యాల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారిని నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 29వ వార్డు టీడీపీ ఇంచార్జి మంజుల సుబ్బరాయుడు మరియు అద్దంకి నాగరాజు గారితో కూడిన బృందం ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వార్డులోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యకలాపాలు, మరియు ప్రజలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు




# సుందర మచిలీపట్నం లక్ష్యంగా అభివృద్ధి పనులకు శ్రీకారం

మచిలీపట్నం,:(ఎల్లో సింగం)

దశాబ్దాల చరిత్ర కలిగిన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో వెనుకబడకుండా చూసుకుంటానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. 48వ డివిజన్లో డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 35వ డివిజన్ రాజుపేట కొత్త మసీదు సెంటర్లో మూడు కల్వర్టులు, రెండు డ్రైన్ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. 48వ డివిజన్ నిజాం పేట రంగా విగ్రహం పక్క రోడ్డులో కల్వర్టు మరియు %ఎణూజు% పైపులైన్ పనులను ప్రారంభించారు.